



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శుక్రవారం 30 మే 2025 పేజీలు 8


- ముందుకు సాగని వికారాబాద్ నారాయణపేట కృష్ణ రైల్వే పనులు
- ఎక్కడ వేసిన గొంగడి అక్కడే...
- సర్వేలకే పరిమితం



## పేటలో రైలు కూత కూసేదెప్పుడు..?

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లాలో దశాబ్దాలుగా నిరీక్షిస్తున్న రైల్వే నిర్మాణం కలగానే మిగిలిపోతుంది. దశాబ్దాల కాలంనాటి కల నెరవేరుతుందనుకున్న ఆశలు అడియాశలావుతున్నాయి. వికారాబాద్ నుంచి కొడంగల్ కృష్ణా నది వరకు కొత్త రైల్వే లైను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలను రైల్వేబోర్డు పరిగణనలోకి తీసుకోలేదు. కొత్త రైల్వే నిర్మాణం దరిదాపుల్లో కూడా కనిపించడం లేదంటూ ప్రజలు నిరాశకు గురవుతున్నారు. ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారు కానీ తెలంగాణ రైల్వే ప్రాజెక్టులకు మాత్రం కేంద్రం నుంచి కాసులు రాలడం లేదని కొత్తగా రైల్వే లైన్ల కోసం నారాయణపేట జిల్లా ప్రాంత వాసుల దశాబ్దాలు గా ఎదురుచూపేలే మిగులుతున్నాయి. ఎన్నో ఏళ్లుగా ఆశగా ఎదురు చూడటం తప్ప చేసేదే ఏమిలేక పోలేదు ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ లో కొత్త రైల్వే లైన్ లో కోసం నిధులు విడుదల చేస్తున్న విషయంలో నారాయణపేట జిల్లా ప్రాంతానికి నిరాశే మిగులుతుంది. కృష్ణ నుంచి కొత్తగా రైల్వే లైన్ ఏర్పాటు ప్రతిపాదనలు సర్వేకే పరిమితమైతుంది. కేంద్ర ప్రభుత్వం మాత్రం బడ్జెట్లో నిధులు మంజూరు చేయటం లేదు . సర్వే చేసి నిధుల మంజూరుపై ఆశలు ఊరిస్తున్నారని ఈ ప్రాంత ప్రజల మనో వేదన ప్రభుత్వానికి అర్థం చేసుకోవడం లేదని ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త రైల్వే లైన్ ఏర్పాటు చేస్తే ప్రజారవాణ వ్యవస్థ అభివృద్ధి చెందుతుంది. ఈ ప్రాంతం పై వివక్ష చూపకుండా కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం నిధులు కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు అంటున్నారు కొత్త రైల్వే లైన్ల కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నప్పటికి కృష్ణ నారాయణపేట మీదుగా వికారాబాద్ వరకు రైల్వే లైన్ ఏర్పాటు కోసం ఎలెక్షన్ ల ముందు గుర్తుకు వస్తున్న కేంద్ర ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదు గతంలో అనేక సార్లు సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేశారు. జిల్లా ప్రజల ఆశలు ప్రజలు రైలు కూత కోసం ఏళ్లుగా నిరీక్షిస్తున్నారు ఈ ప్రాంతం మీదుగా కొత్త రైల్వే లైన్ల కోసం ఈ సారైనా కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందేమోనని ఎదురుచూస్తున్నారు. కేంద్రం ప్రవేశపెట్టే బడ్జెట్లో మాత్రం ఈ రైల్వే లైన్లకు నిధులు కేటాయించపోతుడటంతో. ప్రజారవాణా,

మిగతా 2లో

### ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు
## పోటెత్తుతున్న వరద ప్రవాహం

- దిగువకు 12 గేట్లు ఎత్తి నీటి విడుదల
- నిండుకుండల ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహము కొనసాగుతుంది ఎగువన కురుస్తున్న వర్షాలకు ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు భారీ ఎత్తులో వరద నీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్టుకు ఎగువ నుంచి ఇన్ఫ్లో కొనసాగుతున్నట్లు పిజెపి అధికారులు తెలిపారు ప్రాజెక్టుకు ఎగువ నుంచిఒక లక్ష క్యూసెక్కుల నీటి వరద చేరుతున్నట్లు గురువారం సాయంత్రం తెలిపారు.జూరాల ప్రాజెక్టులో 12 గేట్లను ఎత్తి 82 వేల క్యూసెక్కుల నీటి విడుదల చేస్తున్నారు.ఎగువ రాష్ట్రాలైన మహారాష్ట్ర కర్ణాటక లో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరుతున్నది, ఎగువ ప్రాంతం నుంచి 1 లక్ష క్యూసెక్కుల వరద నీరు వస్తుండడంతో జూరాల ప్రాజెక్టు అధికారులు అప్రమత్తమై జూరాల ప్రాజెక్టులో 12 గేట్లను ఎత్తి 82 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు శ్రీశైలం ప్రాజెక్టుకు వదులుతున్నారు. నెట్టెంపాడు ఎత్తిపోతలకు 1500 క్యూసెక్కులు 59 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 7.350 టీఎంసీల నీట నిల్వ ఉన్నట్లు తెలిపారు.

### పాన్‌గల్, పెబ్బేరు రోడ్ల విస్తరణ
## పనులను వెంటనే ప్రారంభించాలి

- పనుల్లో జాప్యం జరిగితే అధికారులపై చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** వనపర్తి పట్టణం నుండి పెబ్బేరు, పాన్ గల్ వెళ్ళే రహదారుల విస్తరణ పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ తన ఛాంబర్‌లో రోడ్డు విస్తరణ పై సంబందించిన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో రోడ్డు విస్తరణ పనులు చాలా జాప్యం జరుగుతుందని, ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా పనులు ప్రారంభించాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న భవన నిర్మాణాలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. రోడ్డు విస్తరణలో స్థలం కోల్పోయే వారికి టి.డి.ఎస్ (ట్రాన్ఫరబుల్ డెవలప్మెంట్ రైట్స్) బాండ్ లు తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో నాలుగింతలు లాభం ఉంటుందని అందువల్ల టి.డి.ఆర్ పై అవగాహన కల్పించాలని సూచించారు. టి.డి.ఆర్ అనేది

మిగతా 2లో

### బడిబాట కార్యక్రమాన్ని
## విజయవంతంగా నిర్వహించాలి

-జూన్ 6 నుంచి 19 వ తేదీ వరకు బడిబాట - విద్యాశాఖ పై ప్రత్యేక దృష్టి
-100% నమోదు ప్రక్రియను చేపట్టాలి - క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేపడతాను
-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** బడిబాట కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించి, బడి బయట ఉన్న పిల్లలందరినీ గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. జూన్ 6 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించి, బడిబయటి పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో డిఇఓ రమేష్ కుమార్, సెక్టోరియల్ అధికారులు, మండల విద్యాశాఖాధికారులు, సిడిపివోలు, సంబంధిత శాఖల అధికారుల తో కలిసి జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ పిల్లలందరికీ విద్యను అందించడం ద్వారా వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు, పథకాల గురించి తల్లిదండ్రులకు, ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, స్వయం సహాయక బృందాలు కలిసి ఇంటింటికీ వెళ్లి విద్య ప్రాముఖ్యతను వివరించాలని, బడి ఈడు పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేరేలా ప్రోత్సహించాలని తెలిపారు. బడి మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడమే బడిబాట కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరంలో విద్యా ప్రమాణాల అమలు, పాఠశాలలు తెరిచేలోపు విద్యార్థులకు న్యా యమైన ఏకరూప దుస్తులు తయారు చేసి అందివ్వడం బడిబాట కార్యక్రమం నిర్వహణ సంబంధిత విషయాలపై కలెక్టర్ పలు సూచనలు సలహాలు అందించారు.

మిగతా 2లో

## ఎన్నికలంటేనే కాంగ్రెసోలకు భయం



**కృష్ణ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలో ఏ ఒక్కటి అమలు చేయక స్థానిక సంస్థల ఎన్నికలు అంటేనే భయపడుతున్నదని కున్సి గ్రామ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఎం.భీమ్ ఆరోపించారు. గురువారం పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలతో అధికారంలోకొచ్చి ఏడాదిన్నర కాలం పూర్తయిన హామీలు అమలు చేయక కాంగ్రెస్ పాలనపై గ్రామీణ ప్రాంతాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందన్నారు. సర్పంచులు లేక గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసి,అభివృద్ధికి నోచుకోవడం లేదని మండిపడ్డారు. మహిళా భృతి, రైతు భరోసా, అరకొరా రుణమాఫీ, రూ. 500 బోనస్, తులం బంగారం, పింఛన్లు పెంచక, ఇచ్చిన హామీలు అమలులో కాంగ్రెస్ విఫలం కావడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గ్రామీణ ప్రాంతాల ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఎప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టిన ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతుందని భీమ్ ధీమా వ్యక్తం చేశారు.

## తాహశీల్దార్‌కు సన్మానం చేసిన కాంగ్రెస్ నాయకులు



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో విధులు నిర్వహిస్తున్న తాహశీల్దార్ రాజ గణేష్‌కు వివాహ వార్షికోత్సవ సందర్భం గా మండల కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేయించి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ నాయకులు సంపత్ కుమార్, హనీమీ రెడ్డి, బుడ్డ రవి, రెవిన్యూ అధికారులు గౌరీ శంకర్, రాఘవేంద్రరావు, లాల్లు, సాయినాథ్, సురేష్ పాల్గొన్నారు.

## చారకొండ సిపిఐ మండల కార్యదర్శిగా ఏసారపు అశోక్ గౌడ్

**చారకొండ, మేజర్ న్యూస్ :** చారకొండ మండల భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శిగా ఏసారపు అశోక్ గౌడ్‌ను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల్ నరసింహ, సిపిఐ జిల్లా సమితి నేత డాక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ప్రభుత్వాలు ఎన్నికలు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ నియంతంగా వివరిస్తుందన్నారు.

## కూత కూసేదెప్పుడు..?

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధికి రైల్వే సదుపాయం కీలకం కాగా ప్రతీసారి కొత్త రైల్వే లైన్ల ఏర్పాటు ప్రతిపాదనలకే పరిమితమవుతోంది. ఇందుకోసం అవసరమైన నిధుల కేటాయింపుల్లో మాత్రం మోక్షం లభించడంలేదు. రైల్వేలైన్ కోసం హద్దులు ఏర్పాటు చేసిన ఏళ్ల తరబడిగా నిధుల కేటాయింపులు జరగలేదు. ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో నిధుల కేటాయింపు గురించి కేంద్ర ప్రభుత్వం ఊసెత్తలేదు. రైల్వే లైన్ల కోసం నిధులు దక్కకపోవడంతో ప్రజలు నిరాశ చెందారు. కొత్తగా రైల్వే మార్గం ఏర్పాటు జరిగితే ప్రజారవాణా వ్యవస్థ అభివృద్ధి చెందుతుంది. ఈ ప్రాంతంలో ఉన్న భూముల విలువ పెరుగుతుంది. కేవలం వ్యవసాయ మీద ఆధారపడి ఉపాధి లేక వలసలు వెళుతున్న ఈ వెనకబడిన ఈ ప్రాంతాలలో పరిశ్రమలు ఏర్పడి అనేక మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు అభిస్తాయని ఇకనైనా స్థానిక మంత్రి పాలకుల అధికారుల చొరవతో ప్రాంత ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నా ఆశయాన్ని నెరవేర్చాలని కోరుతున్నారు.

## పనులను వెంటనే ప్రారంభించాలి

(మొదటి పేజీ తరువాయి)

భూమి కోల్పోయే యజమానులకు బాండ్ రూపంలో ఇప్పుడు మార్కెట్ విలువను బట్టి ఇస్తారని ఇది మార్కెట్ పెరిగే కొద్దీ విలువ పెరుగుతూ నాలుగింతలు లాభం ఉంటుందని వివరించారు. రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న యజమానులతో సమావేశం ఏర్పాటు చేయాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ ను సూచించారు. రోడ్డు విస్తరణ పనులు మాత్రం తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, రోడ్లు భవనాల కార్య నిర్వాహక ఇంజనీర్ దేశ్యా నాయక్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పిద్దాం : మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి




**పాలమూరు మేజర్ న్యూస్ :** ప్రభుత్వ బడులు అభివృద్ధి కావాలని, చదువులో అంతరాలు పోవాలని, ధనికులు, పేదలు అని తేడా లేకుండా ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో చేరి, ఊరి బడులను కాపాడుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల ద్వారానే నాణ్యమైన విద్య అందుతుందని తెలంగాణ రాష్ట్ర పౌర స్పందన వేదిక )రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ బడుల బలోపేతం కోసం చేపట్టిన ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు ప్రచార జీపు జాత గురువారం జిల్లా కు చేరుకున్న సందర్భంగా ఆయన ప్రసంగించారు. జాతకు టీఎస్ యుటిఎఫ్ , పెన్షనర్లసంఘం తో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు ఉన్నాయని, తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని,నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పై ఉందని కోరారు. కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే రవికుమార్, ఎన్ వెంకటేష్, జిల్లా నాయకులు అజయ్, హేమంత్, వివిధ మండలాల నాయకులు,పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కేపి మంగ,తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే రామదాసు, నరసింహులు పాల్గొన్నారు.

## భారత్ మాలా రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన ప్రతిఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తాము

### - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్




**గద్వాల మేజర్‌న్యూస్:** భారత్‌మాలా రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయపరంగా నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు.ఐడీఓసీ సమావేశ మందిరంలో జాతీయ రహదారి నిర్మాణానికి భూములు కోల్పోయిన కే.టీమండలం కుచినేర్ల, అయిజ మండలం దేవబండ గ్రామాల రైతులతో జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రైతుల నుంచి ప్రత్యక్షంగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో కేటీ దొడ్డి నుండి రాజోలి వరకు సుమారు 55 కిలోమీటర్ల పొడవున భారత్ మాల రహదారి నిర్మించబడుతున్నదని తెలిపారు. భారత్ మాలా రహదారి పూర్తయిన తర్వాత రవాణా, వ్యవసాయం, వ్యాపారం వంటి అనేక రంగాల్లో జిల్లా వేగవంతమైన అభివృద్ధి సాధించగలదని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రాజెక్టులో ఇప్పటికే 70 నుండి 80 శాతం వరకు పనులు పూర్తయ్యాయని,ఇది రైతుల సహకారంతోనే సాధ్యమైందని పేర్కొన్నారు.రైతుల సహకారంతో మిగిలిన పనులను త్వరగా పూర్తిచేసి, రహదారిని ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకోవరావడం జరుగుతుందని తెలిపారు. రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి ప్రతిఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. నష్టపరిహారం పెంచే దిశగా ఎన్‌హెచ్‌ఏఐ అధికారులతో చర్చలు జరుపుతున్నామని, తగిన నిధులు మంజూరు అయ్యేలా ప్రభుత్వం చర్యలుతీసుకుంటుందని తెలిపారు.రైతుల సహకారం వల్లే ఈ ప్రాజెక్టు ఈ స్థాయికి చేరుకుందని కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్‌లో కూడా అదే విధంగా సహకారం అందిస్తే, మిగిలిన పనులు త్వరగా పూర్తయ్యే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ,నర్సింగ రావు,రైతులు పాల్గొన్నారు.

## ఫెయిల్ అయిన విత్తనాలను రీ శాంపిల్ చేయాలి

### - సీడ్ పత్తి రైతులపై కంపెనీలు, ఆర్గనైజర్ల దోపిడీ అన్యాయం

### - నడిగడ్డ హక్కుల పోరాట సమితి మల్దకల్ మండల అధ్యక్షులు. విష్ణు



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లాలో సీడ్ పత్తి రైతులను సీడ్ కంపెనీలు, ఆర్గనైజర్లు అనేక రకాలుగా దోపిడీ చేస్తున్నారని, ఈ విషయంపై నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి నివేదిక అందజేయడానికి జిల్లాలో ఉన్న రైతులు ఈ నెల 31న పెద్ద ఎత్తున గద్వాలకు తరలిరావాలని మండల కేంద్రంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయంలో గురువారం మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీడ్ పత్తి సాగు చేస్తున్న రైతులను కంపెనీలు, ఆర్గనైజర్లు రోజుకో కొత్త నాటకానికి తెర లేపుతూ, అన్యాయంగా నట్టేట ముంచుతున్నారని వారి దోపిడీకి అడ్డుకట్ట వేయాలని కోరారు. ప్యాకెట్ పై రేట్లు పెంచాల్సిన కంపెనీలు, ఆర్గనైజర్లు రేట్లు పెంచకుండా రైతులను అన్యాయం చేస్తున్నారని అలాగే పాస్ అయిన విత్తనాలను ఫెయిల్ అయినట్లు నిర్ధారణ చేసి అనేక రకాలుగా రైతులను అప్పులపాలు చేసి కొత్త నాటకానికి తెరలేపుతున్నారని తెలిపారు. మొదటి నుంచి సీడ్ పత్తి రైతుల తరఫున నడిగడ్డ హక్కుల పోరాట సమితి పోరాటం చేస్తుందని, ఆర్గనైజర్ల దోపిడీ అడ్డుకట్ట వేయడానికి రైతులను మమేకం చేయడానికి ఎల్లప్పుడు ముందుంటుందని అన్నారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి కంపెనీలు, ఆర్గనైజర్లు చేస్తున్న మోసాలపై, సీడ్ పత్తి రైతుల సమస్యల పరిష్కారానికై నివేదిక అందజేయడానికి ఈ నెల 31న జిల్లాలో ఉన్న రైతులు తప్పకుండా గద్వాలకు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి లవన్న, మండల అధ్యక్షులు విష్ణు, ఉపాధ్యక్షులు నజీముల్లా, ప్రేమ్ రాజ్, , మండల కార్యదర్శి ఉప్పరి కృష్ణ, బంగారు తిమ్మప్ప, దాసరిపల్లి రాముడు, నాయకులు మీసాల కిష్టన్న, మల్దకల్ అంజి, బంగి పరిష, మల్లెం దొడ్డి సుదర్శన్, నాగర్ దొడ్డి కృష్ణ, ముద్దుల నర్సన్న, తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

బడిబాట కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించడానికి మూడు కేటగిరీల వారీగా విద్యార్థినీ, విద్యార్థులను గుర్తించాలని, బడుల్లో చేర్చే సమయానికి అంతా సిద్ధం చే సుకోవాలని సూచించారు. ముఖ్యంగా అంగన్‌వాడీ నుంచి ప్రాథమిక పాఠశాలలకు, ప్రాథమిక పాఠశాల నుంచి ఉన్నత పాఠశాలలకు విద్యార్థులు నమోదు అయ్యేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమై న గుణాత్మక విద్యను అందించాలనే లక్ష్యంతో అధికారులు సంసిద్ధంగా ఉండాలన్నారు. పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాల సరఫరా విధానాన్ని విద్యాశాఖాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇదివరకే పాఠశాలలకు చేరుకున్న నోటు పుస్తకాలను తరగతి వారీగా విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారమే పంపిణీ చేయాలని విద్యార్థులకు నోటు పుస్తకాలను తక్కువ పంపిణీ చేసినట్లు గతంలో తాను పాఠశాలను సందర్శించినప్పుడు తన దృష్టికి వచ్చిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పాఠ్యపుస్తకాలు కొరత లేకుండా విద్యార్థులకు అందరికీ పాఠ్యపుస్తకాలు సరఫరా అయ్యేలా ప్రణాళికబద్ధంగా పంపిణీ చేయాలని డిఈవో రమేష్ కుమార్ ను కలెక్టర్ ఆదేశించారు. ఏకరూప దుస్తులు జూన్ 8వ తేదీల్లోగా జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలలకు చేరవేయాలని డిఆర్డిఏ పిడి చిన్న ఓబులేష్ ను కలెక్టర్ ఆదేశించారు., నిర్దేశిత గడువు తేదీలోగా సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మండల విద్యాధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా పనిచేసే ఈ విద్యా సంవత్సరం సాధించిన ఫలితాల మాదిరిగానే వచ్చే విద్యా సంవత్సరం కూడా మరింత ఉత్తమ ఫలితాలు సాధించేలా పాఠశాలల పునః ప్రారంభం నుంచి పాఠశాలల పర్యవేక్షణను పకడ్బందీగా కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. మంచిగా పని చేసే ఉపాధ్యాయులకు ప్రశంసలు అందజేస్తామని, పనిచేయని వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

## రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు

### - మండల వ్యవసాయ అధికారి గుండూరు అనిల్



**లింగాల, మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సంఘంలో జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయఅధికారి గుండూరు అనిల్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ భూసారంను పెంపొందించేందుకు, సేంద్రియ కర్బన శాతంను పెంచేందుకు ఉపయోగపడే జిలుగ విత్తనాలు (గ్రీన్ మెన్యూర్ సీడ్స్) 9.9 క్వింటాళ్ల విత్తనం ప్రస్తుతం లింగాలలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అందుబాటులో ఉంచినట్లు ఆయన వెల్లడించారు. రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం మండల వ్యవసాయ విస్తరణ అధికారి నీ సంప్రదించి అనుమతి పొంది కొనుగోలు చేసుకోవాలని సూచించారు. 30 కేజీలు జీలుగు విత్తనాలు గల ఒక సంచికి రు. 2138 రూపాయలు చెల్లించి కొనుగోలు చేయాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు

## జర్నిస్టుల సమస్యలపై పోరాడుతుంది

### - రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య



**వనపర్తి రాజీవ్‌చౌక్ మేజర్‌న్యూస్:** టిడబ్ల్యుజెఎఫ్ వనపర్తి జిల్లా సన్నాహక సమావేశం గురువారం వనపర్తి పట్టణం తెలంగాణ గజిటెడ్ ఉద్యోగుల సంఘ భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య మాట్లాడుతూ నేటి సమాజానికి జర్నలిజం అనేది అవసరమని, జర్నలిస్టు అనేవారు రాజకీయ నాయకులకు వత్తాసు పలకడం కాదు ప్రజల పక్షాన, జర్నలిస్టుల పక్షాన నిజమైన జర్నలిస్టులు నిలబడాలని వారు అన్నారు. ఉపాధ్యక్షులు బండి విజయ్ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగంలో ఫోర్త్ ఎస్టేట్గా పిలువబడే జర్నలిజం, నేడు సంఘాల రూపంలో ఏర్పడి కొంతమంది వ్యక్తులు కొన్ని సంఘాలు అధికార పార్టీలకు అమ్ముడపోతున్నాయని, ఫెడరేషన్ అనేది నిటారుగా నిలబడి జర్నలిస్టుల పక్షాన కొట్లాడుతుందని, ఈ జర్నలిస్టు ఫెడరేషన్ అనేది కులాలకు మతాలకు అతీతంగా పని చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంబటి స్వామి, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, ఆర్థిక కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు హుస్సేన్, కార్యదర్శి శేఖర్ తో పాటు జర్నలిస్టు ఫెడరేషన్ లో నూతనంగా సభ్యత్వం తీసుకున్న జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకంలో నిజమైన లబ్ది దారులను ఎంపిక చేయండి



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు వంగూరు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మండల కమిటీ తరఫున, ఎంపీడీవో కు 'రాజీవ్ యువ వికాసం' పథకంలో నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయగలరని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగింది. మండల అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నిరుద్యోగ జీవనోపాధికై," రాజీవ్ యువ వికాసం"పథకంలో అప్లై చేసుకున్న అభ్యర్థులను కులమత రాజకీయ వర్గాలకతీతంగా, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేకుండా, బ్యాంకుల యొక్క సిబిల్ స్కోర్ నిబంధన వర్తించకుండా,ఆర్థికంగా వెనుకబడ్డ వారిని, జీవనోపాధి వృత్తులకై ఆధారపడి అప్లై చేసుకున్న నిజమైన లబ్ధిదారులను పరిశీలించి, న్యాయబద్ధంగా ఎంపిక చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి , మండల బిజెపినాయకులు కొండ వెంకటేశ్వర్లుశెట్టి,అమర్నాథ్, తిరుమలాయపల్లి శ్రీనివాసులు, కురుమన్న బురాన్ కొండన్న, అజ్జకొల్లు వడ్డే రాజు, చంద్రన్న గౌడ్ కొన్నూరు మొగులన్న, కొత్తపల్లి భరత్, అగ్రహారం రాము, భాస్కర్, శంకరమ్మ పేట రాములు, నెలివిడి ఆంజనేయులు, మదనాపురం వడ్డే బాబు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లను త్వరగా నిర్మాణం చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి





**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన లబ్దిదారులు ఇండ్లు త్వరగా నిర్మాణం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ హన్వాడ మండలం లో పర్యటించారు. మండలంలో ఇబ్రహీంబాద్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించి లబ్ధిదారుల తో మాట్లాడారు.గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు 91 మంజూరు చేయగా, వాటిలో 6 బేస్మెంట్, 56 మార్కింగ్ చేసినట్లు అధికారులు వివరించారు. వాటిలో బేస్మెంట్ కంప్లీట్ అయిన లబ్దిదారురాలు గిరిజ ఇంటి దగ్గరికి వెళ్లి కలెక్టర్ పరిశీలించారు. బేస్మెంట్ ఎన్ని చదరపు అడుగులు కట్టారు అని కలెక్టర్ అడిగారు. 408 చదరపు అడుగులు నిర్మాణం చేసుకుంటున్నట్లు తెలిపారు. నీవు ఏం చదువుకున్నావు అని కలెక్టర్ అడగగా డిగ్రీ చదువుకున్నాను అని తెలిపారు. మీకు ఇసుక ఎక్కడి వచ్చింది అని కలెక్టర్ అడుగగా పక్కన వాగు నుండి ఉచితంగా తీసుకున్నట్లు గిరిజ కలెక్టర్ కు తెలిపారు. తరువాత పక్కన ఉన్న లబ్దిదారురాలు పద్మ ఇంటికి వెళ్లి నిర్మాణం పరిశీలించారు. మీకు ఇల్లు మంజూరు అయినందుకు ఎలా ఉంది అని అడిగింది మాకు చాలా ఆనందంగా ఉంది ఇంతకుముందుకు మేము రెంట్ హౌస్ లో ఉన్నాము ఇప్పటివరకు ఇల్లు కట్టుకోలేదు ఇప్పుడు కట్టుకుంటున్నాము అని పద్మ కలెక్టర్ కు తెలిపింది. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ డిజైన్ ప్రకారం 5 లక్షల యూనిట్ కాస్ట్ లో టెక్నాలజీ ప్రకారం తక్కువ ఖర్చుతో అందంగా కట్టుకోవచ్చు అని కలెక్టర్ వారికి అవగాహన కలిగించారు. ఇండ్లు మంజూరైన లబ్ధి దారులు నిర్మాణం చేసుకునేలా ప్రోత్సహించాలని అన్నారు. ఇంటి నిర్మాణం ఏప్పటివరకు పూర్తి చేస్తారు అని అడిగింది రెండు నెలల్లో పూర్తి చేస్తాను అని చెప్పారు.దశల వారీగా డబ్బులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు ఇల్లు నిర్మాణానికి మొత్తం ఖర్చు ఎంత వస్తుంది కలెక్టర్ అడిగారు ఆరు నుంచి ఏడు లక్షలు వస్తుంది అని చెప్పారు అంత ఖర్చు ఎందుకు వస్తుంది ప్రభుత్వ డిజైన్ ప్రకారం ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేసుకోవాలని సూచించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో కట్టిన ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను పరిశీలించి గృహనిర్మాణ శాఖ అధికారులను అభినందించారు. లబ్ధిదారులకు మోడల్ గృహ నిర్మాణం చూపించాలని అన్నారు. హన్వాడ దాచక పల్లి లో చెంచు కాలనీ లో పేదల గృహాలు పరిశీలన అనువాద మండలంలోని దాచేపల్లి గ్రామంలో చెంచు కాలనీ లో జిల్లా కలెక్టర్ పర్యటించారు 1988 -సంవత్సరంలో 8000 యూనిట్ కాస్ట్ తో పెట్టించుకున్న పేదల గృహాలను కలెక్టర్ పరిశీలించారు చెంచు కాలనీ నివాసులు జిల్లా కలెక్టర్ కలిసి 37 ఇంద్రమైన్లు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించడం జరిగింది. వారి అభ్యర్థన మేరకు జిల్లా కలెక్టర్ గురువారం చర్చి కాలనీలో శిథిలావస్థలో ఉన్న 25 ఇండ్లను అధికారులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పంచాయతీ కార్యదర్శి ఎంపీడీవోను ఇంజన్ వెరిఫై చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట గృహ నిర్మాణ శాఖ పి.డి.వైద్యం భాస్కర్,మండల అధికారులు అన్నారు. హన్వాడ మండల కేంద్రంలో అగ్రో రైతు సేవా కేంద్రం తనిఖీ చేసిన కలెక్టర్ హన్వాడ మండలంలో ఆగ్రో రైతు సేవాకేంద్రంను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల స్టాక్ పరిశీలించారు. రైతులతో మాట్లాడి ఏ పంటలు సాగు చేస్తున్నారు. అడిగి తెలుసుకున్నారు. జీలుగ విత్తనాలు %ఎ% పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుకు విత్తనాలు,ఎరువులు కొన్న రశీదు తీసుకోవాలని,రశీదు పంట పూర్తి అయ్యే వరకు భద్ర పరచుకోవాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా రైతులకు కావలసిన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఎలాంటి కొరత లేదని తెలిపారు. జిల్లాలో రైతులకు ఎరువులు విత్తనాలు పురుగుమందులు సకాలంలో నాణ్యమై అందే విధంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నకిలీ విత్తనాలను నియంత్రణలో భాగంగా వ్యవసాయ ,పోలీస్ శాఖల సమన్వయంతో టాస్క్ ఫోర్స్ బృందాల షురూ చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విత్తనాలు ఎరువులు, పురుగుమందుల షాపుల యజమానులు ఎక్స్పరి డేట్ లోపు అమ్మాలని, నకిలీ విత్తనాల అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామన్నారు. జిల్లాలో పత్తి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వం ద్వారా సూచించిన నాణ్యమైన పత్తి విత్తనాలు ఉపయోగించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. అవసరానికి అనుగుణంగా పచ్చిరొట్ట విత్తనాలు రైతులకు సబ్సిడీతో పంపిణీ చేస్తున్నట్లు సూచించారు.

## భగీరథ విగ్రహ ఆవిష్కరణలో అందరూ పాల్గొనాలి: మోడల తిరుపతయ్య



**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని తొమ్మిదో వార్డ్ మరి కుంట లో 30.05.2025 శుక్రవారం రోజు భగీరథుని విగ్రహావిష్కరణ లో ప్రతి ఒక్క సాగర బంధువులు పాల్గొనాలని జిల్లా అధ్యక్షులు మోడల తిరుపతయ్య సాగర్ తెలిపారు. జిల్లా నుంచి కాకుండా రాష్ట్రంలో సగర రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, ప్రధాన కార్యదర్శి గౌరిక సత్యం సాగర్, వనపర్తి స్థానిక ఎమ్మెల్యే మేగా రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లాల చిన్నారెడ్డి గారు, మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, తదితల ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు. జిల్లాలోని ప్రతి ఒక్క సాగర బంధువులు మహిళా నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, యూత్ నాయకులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ భగీరథ మహర్షి కఠోరమైనటువంటి తపస్సు చేసి దివి నుంచి భూమికి గంగను తీసుకొచ్చే ప్రయత్నం చేయడం జరిగింది. ఆ సందర్భంగా గంగామాత ప్రత్యక్షమై దివి నుంచి భువికి నేను నేరుగా వస్తే భూమండలం అల్లకల్లోలం అయితదని గంగా మాత భగీరథ మహర్షికి తెలపడం జరిగింది శివుడికి తపస్సు చేస్తే శివుని తలపై నేను గంగగా వాలి భూమి పైకి వస్తానని గంగామాత తెలపడం జరిగినది శ్రీ భగీరథుడు మళ్లీ శివుడికి ప్రత్యక్షం కావడం కోసం ఒంటి కాలుపై తపస్సు చేసి కఠోరమైనటువంటి దీక్ష చేపడతాడు అప్పుడు శివుడు ప్రత్యక్షమై ఆ గంగను తన జటాజూటం పైకి తీసుకుని ఆ యొక్క నీరును సగరుల పైన పారిస్తానని భగీరథుని తపస్సుమిచ్చి చెప్పడం జరిగింది అప్పుడు గంగా మాత దివి నుంచి భువికి నీరుగా మారి రావడం జరుగుతుంది శివుడు ఆ గంగను తన శిరస్సుపై తీసుకొని అక్కడి నుంచి సగర వంశస్తులపై పారించడం జరుగుతది తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర సంగం ఉపాధ్యక్షులు చిలుక సత్యం సాగర్ వనపర్తి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పల్లె సత్యనారాయణ సాగర రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చీర్ల విష్ణు సగర వనపర్తి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు చీర్ల జనార్ధన్ సగర, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావుల నాగరాజు సాగర్, గొబ్బూరి చంద్రాయుడు సగర ఛీర్ల నాగేంద్రం సగర, టౌన్ యూత్ అధ్యక్షులు చీర్ల మహేష్ సాగర్, మర్రికుంట ప్రధాన కార్యదర్శి చీర్ల రాజు సగర కోశాధికారి మో డల శివసాగర్ ఉపాధ్యక్షులు యాదగిరి సాగర్ పట్టణ మాజీ అధ్యక్షులు చీర్ల పెదనాగులు సగర,అధ్యక్షులు చీర్ల ఆంజనేయులు. ప్రధాన కార్యదర్శి చీర్ల రాజు. గౌరవ అధ్యక్షులు చీర్ల నాగేంద్రం. కోశాధికారి మోడల్ శివ. ఉపాధ్యక్షులు మోడల్ యాదగిరి. చీర్లనాగ స్వామి. చీర్ల శ్రీనివాసులు. చీర్ల అయ్యన్న చీర్ల సత్యం చీర్ల నాగరాజు. మహేష్. గుంటి సుధాకర్. గుంటి మహేష్. రాజు.ఛీర్ల శాంతన్న సగర, తదితరులు పాల్గొన్నారు.

## టి.యస్.యు.టి.ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బడులల్లో విద్యార్థుల నమోదు ప్రచార జాతర

### - టి.యస్.యు.టి.ఎఫ్ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు కే.రవికుమార్, ప్రధాన కార్యదర్శి యన్. వెంకటేష్ పిలుపు



**మిడ్జిల్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం రోజు టి.యస్.యు.టి.ఎఫ్ సంఘం ఆధ్వర్యంలో మిడ్జిల్ మండలం యు.పి.యస్ -చిల్వేర్ గ్రామంలో బడిబాట కార్యక్రమం ప్రారంబించారు. ఈ సందర్బంగా జడ్చర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తంగెళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి ,జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని, ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు అన్ని అర్హతలు కలిగి ఉన్నారని , వారు అనుభవంతో బోధిస్తున్నారని,ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియం తో పాటు ఇంగ్లీష్ మీడియం కూడా ప్రవేశపెడుతున్నారని, విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు,రెండు జతల బట్టలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం ,కంప్యూటర్ ద్వారా విద్య అందిస్తున్నామని,ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతుందని,వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది. చిల్వేర్ తోపాటు, రాణిపేట, వల్లభరావుపల్లి, వసుప్పుల, దోనూర్, మున్ననూర్, వాడియాల్, మిడ్జిల్, బోయిన్ పల్లి , తదితర గ్రామాల్లోలి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సిములు జిల్లా ఉపాధ్యక్షులు, మన్యం జిల్లా కార్యదర్శి, వెంకటయ్య (మిడ్జిల్ మండల అధ్యక్షులు) రమేష్ (ప్రధాన కార్యదర్శి) రమేష్ గౌడ్, ప్రభావతి, కృష్ణ , నరేష్ , మల్ల స్వామి, నజీర్, శ్యామల కుమారి, హర్యా , కవిత, కృష్ణయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రత్యేక కంటి శిబిరంలో 51 మందికి కంటి ఆపరేషన్లు

### - అప్తాలమిక్ అధికారి కోట్ర బాలాజీ



**నాగర్‌కర్నూల్ రూరల్ మేజర్‌న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా నాగర్ కర్నూల్ డివిజన్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రత్యేక కంటి చికిత్స శిబిరంలో 155 మందిని పరీక్షించగా 51 మందికి కంటిపోర, క్యాటరక్ట్ ఉన్నట్లు గుర్తించి ప్రత్యేక అంబులెన్స్‌లో మహబూబ్నగర్‌కు పంపినట్లు అప్తాలమిక్ అధికారి కోట్ర బాలాజీ తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 155 రోగులకు ప్రత్యేకంగా సాధారణ మరియు కంటి పరీక్షలు నిర్వహించగా, అందులో కంటి దృష్టి సమస్య, కంటిపోర ఉన్నట్లు గుర్తించి ప్రత్యేకంగా వారిని లయన్ రాంరెడ్డి ఏనుగొండ ఆసుపత్రికి అంబులెన్స్ లో పంపినట్లు ఆయన తెలిపారు.అందరికీ ఉచితంగా కంటి ఆపరేషన్ నిర్వహించి ,నల్లని అద్దాలు, మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్తాలమిక్ అధికారి వెంకట్ స్వామి,సుకుమార్ రెడ్డి, ఆర్. శ్రీను, ప్రకాష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేటలో డి.ఎస్.పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్

### - పత్రాలు సరిగా లేని 74 వాహనాలను సీజ్ చేసిన పోలీసులు



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలో గురువారం సాయంత్రం నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్ ఆదేశాల మేరకు అచ్చంపేట డిఎస్పి పల్లె శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నెంబర్ ప్లేట్లు సక్రమంగా లేని మరియు సరైన పత్రాలు లేని అచ్చంపేట పోలీసు వారి స్పెషల్ డ్రైవ్ 74 ద్విచక్ర వాహనాలను అచ్చంపేట పీస్ కు తరలించారు. డిఎస్పి శ్రీ పల్లె శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా తమ వాహనాలకు రిజిస్ట్రేషన్ చేసుకుని నెంబర్ ప్లేట్లు ధరించాలని సరైన పత్రాలు కలిగి ఉండాలని రోడ్డు నియమాలు పాటించాలని మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని వాహనదారులకు సూచించారు. ఎట్టి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో అచ్చంపేట వలయ అధికారి జి. రవీందర్, ఎస్సైలు రమేష్ వెంకట్ రెడ్డి, పవన్ కుమార్, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెలకువలు నేరిప్పడమే లక్ష్యం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** విద్యార్థులకు మెలకువలు నేర్పించడమే తమ లక్ష్యమని బాలోత్సవ కమిటీ కన్వీనర్ చెన్నయ్య కో కన్వీనర్ వెంకటయ్య తెలిపారు. కల్వకుర్తి బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత సమ్మర్ క్యాంపు వేసవి సెలవుల్లో విద్యార్థులకు మే నెల ఒక నెలపాటు నిర్వహించారు, గురువారం ముగింపు సభ నిర్వహించారు, సభకు ముఖ్యఅతిథిగా ఎంఈఓ శంకర్ నాయక్ హాజరై సమ్మర్ క్యాంపు నిర్వహణ ను అభినందించారు, వేసవి సెలవుల్లో విద్యార్థులు బయట టైం వృధా చేయకుండా మ్యాథ్స్, ఇంగ్లీష్, తెలుగు ప్రాథమిక అంశాలు ఆటలు, పాటలు నేర్చుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు చాలా ఉపయోగపడతాయని అన్నారు, సమ్మర్ క్యాంపులో పాఠాలు బోధించిన కే. పద్మా, వై. పద్మ ,పవన్ ,కృష్ణ గౌడ్ ,వెంకటేశ్వర్లు, పాండయ్య ను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మాజీ సీనియర్ నాయకులు ఏపీ. మల్లయ్య ,ఎంప్లాయిస్ పత్రిక ఎడిటర్ కే వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు, ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరుశురాములు ,యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు చిన్నయ్య, మండల కార్యదర్శి నెహ్రూ ప్రసాద్, జే వి, వి, నాయకులు వెంకటయ్య తదితరులు ఉన్నారు.

# జనభేరి విజయంతో... మరింత ఉత్సాహంతో పనిచేస్తాం

### - సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు

### - బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** సమస్యల పరిష్కారం... హక్కుల సాధన కోసం నిర్వహించిన జనభేరి బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా వేలాదిగా తరలివచ్చి మమ్మల్ని ఆశీర్వదించిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు.గురువారం వనపర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో బుధవారం నిర్వహించిన జనభేరి సభ సక్సెస్ వెనుక బీసీ పొలిటికల్ జేఏసీ నాయకుల సమిష్టి కృషి దాగి ఉందన్నారు. సభను విజయవంతం చేయాలని కేవలం ఒక్క పిలుపు ఇవ్వడంతో జిల్లా నలుమూలల నుంచి దాదాపు 20 వేల మంది స్వచ్ఛందంగా తరలివచ్చారని, దీంతో మాపై బాధ్యత పెరిగిందని, మరింత ఉత్సాహంతో పనిచేస్తామన్నారు. బీసీ పొలిటికల్ జేఏసీకి ఆడపడుచుల అండదండలు మెండుగా ఉన్నాయని అనడానికి నిన్న జరిగిన జనభేరి సభ ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకు గ్రామస్థాయి నుంచి ఒక పటిష్టమైన వ్యవస్థ, క్యాడర్, ఉంటుందని, అలాంటి పార్టీలకు దీటుగా జనభేరి సభ విజయవంతం కావడం వెనుక జిల్లా ప్రజలకు మాపై ఉన్న నమ్మకాన్ని గుర్తుగా సూచిస్తుందన్నారు. కొద్దిమందితో ప్రారంభమైన బీసీ పొలిటికల్ జేఏసీ నేడు ఒక వ్యవస్థగా మారిందన్నారు. మేము జనభేరి సభ ద్వారా ప్రజల ముందు పెట్టిన డిమాండ్లను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లోపు పరిష్కరించాలని, లేదంటే బీసీ పొలిటికల్ జేఏసీ తరపున అన్ని స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టి, వారిని గెలిపించుకుని సమస్యలు కూడా మేమే పరిష్కరించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు స్వప్న యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అద్యక్షుడు అంజన్న యాదవ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేందర్ సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## జనుము జీలుగా విత్తనాల పై పెంచిన ధరలను తగ్గించాలి: పరమేశ్వరాచారి



**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం పెంచిన జనము జీలుగా విత్తనాల ధరలను తగ్గించాలని రైతు సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి పరమేశ్వరాచారి డిమాండ్ చేశారు పరమేశ్వరాచారి మాట్లాడుతూ గత రబి సీజన్లో జిలుగా విత్తనాల ధర 30 కేజీల బస్తాదర 2248ఉంటే 50% డిస్కౌంట్ తో 1124 రూపాయలు ఇచ్చేవారు ఇప్పుడు ఏకంగా సగానికి సగం ధర,4275, రూపాయలకు పెంచి 50% సబ్సిడీ తో 2137, రూపాయలకు ఇస్తున్నారు అదేవిధంగా జనుము విత్తనాల ధర 2510 రూపాయలు ఉంటే 50% సబ్సిడీతో 1255 రూపాయలకు ఇచ్చేవారు ఇప్పుడు 5020రూపాయలకు పెంచి 50% సబ్సిడీతో 2510 రూపాయలకు ఇస్తున్నారు రైతులు అరగాలం కష్టపడి పండించిన పంటలకేమో గిట్టుబాటు ధరలు లేక అవస్థలు పడవలసి వస్తున్నది అదే విధంగా కొన్ని వరి కొనుగోలు కేంద్రాలలో వడ్లు నాని కాంటా కాక రైతులు అవస్థపడవలసి వస్తున్నది ప్రభుత్వం ఏర్పడక ముందు రైతులకు రైతు భరోసా కింద ఎకరాకు 15 వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఇప్పుడు 12,000 మాత్రమే ఇస్తామన్నారు కానీ అది కూడా అందరి రైతుల ఖాతాలో జమ కాలేదు అదేవిధంగా రెండు లక్షల వరకు రుణమాఫీ అన్నారు అది కూడా 40% రైతులకు రుణమాఫీ కాలేదు వడ్లు పండించిన రైతులు నేటికీ అమ్ముకోలేక రైతుల బాధలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదు వనపర్తి జిల్లాలో కొన్ని మండలాల్లో కొనుగోలు కేంద్రాలకు వడ్లు తీసుకువచ్చి నెలరోజులు అవుతున్న నేటి వరకు మండలాల్లో కొనుగోలు కేంద్రాల్లో తీవ్రమైన సమస్య ఉన్న పట్టించుకునే నాధుడే లేరు ఇప్పటికైనా రైతులపై కరుణించి కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వడ్లను త్వరగా కొని రైతుల ఖాతాలో త్వరగా రూపాయలుజమ చేయాలని అదేవిధంగాపెంచిన జీలుగా విత్తనాల ధర జనము విత్తనాల ధర తగ్గించి పాత ధరలకేరైతులకు ఇవ్వాలని లేని పక్షంలో రైతులను పెద్ద ఎత్తున సమకూర్చి నిరసన కార్యక్రమం చేస్తామని తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. ఈ సారి ముందస్తుగానే ముసురు వర్షాలు కురుస్తుండడంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా సమన్వయ కమిటీ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దోమల ద్వారా వచ్చే వ్యాధుల నివారణకు వైద్యశాఖ అధికారులు, వైద్య సిబ్బంది ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, ఫైలేరియా లాంటి వ్యాధులు ప్రబలకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధుల నివారణ కు పంచాయతీరాజ్, వాటర్ సప్లై, మున్సిపల్, ఎడ్యుకేషన్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు ముందస్తు ప్రణాళిక కు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గతేడాది జిల్లాలో నమోదైన డెంగ్యూ కేసుల వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటిలలో గతేడాది ఎన్ని కేసులు నమోదు అయ్యాయి? ఎలాంటి నియంత్రణ చర్యలు తీసుకున్నారని కమిషనర్లను అడిగి తెలుసుకున్నారు. వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే శిథిలావస్థకు చేరినపెద్దపెద్ద భవనాలను కూల్చివేసేందుకు యజమానులకు నోటీసులు జారీ చేయాలన్నారు. లేనిపక్షంలో మున్సిపల్ అధికారులే వాటిని కూల్చి వేయించాలన్నారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అంతకుముందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ సిజనల్ వ్యాధుల గురించి, దోమల వల్ల వచ్చే వ్యాధులు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పవర్ పాయింట్ ప్రజెంటెన్ ద్వారా వివరించారు. సమావేశంలో డీఈవో గోవిందరాజులు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శైలజ, డిపిఓ భిక్ష పతి, డి ఎల్ పి ఓ సుధాకర్, నారాయణపేట, మక్తల్, మద్దూర్, మున్సిపల్ కమిషనర్లు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 1 న తెలంగాణ సైక్లింగ్ దినోత్సవం



**మక్తల్ మేజర్ న్యూస్ :** సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్ష కార్యదర్శులు పంకజ్ సింగ్, మణిందర్ పాల్ సింగ్ ఆదేశాల మేరకు, జూన్ 3న ప్రపంచ సైక్లింగ్ దినోత్సవం ను పురస్కరించుకొని. తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో జూన్ 1న ఆదివారము సైకిల్ దినోత్సవాన్ని జరుపుకోవాలని తెలంగాణ సైకిలింగ్ అధ్యక్ష కార్యదర్శులు పి మల్లారెడ్డి బి. విజయ్ కాంత్రావు ఆదేశాల మేరకు జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు తాన్ సింగ్,ప్రధాన కార్యదర్శి బి .గోపాలం ఆధ్వర్యంలో జూన్ 1న ఆదివారం ఉదయం 7 గంటలకు నల్లజానమ్మ గుడి నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ఘనంగా సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నామని, ఆసక్తిగల బాలబాలికలు సొంత సైకిల్ తో, బోనఫైడ్ ,ఆధార్ కార్డుతో ర్యాలీలో పాల్గొనాలని జిల్లా కార్యదర్శి బి.గోపాలం తెలిపారు. అనంతరం 12, 14 ,16 ,18 , సంవత్సరాలలోపు బాల బాలికలకు,19 సంవత్సరాల పైబడిన మహిళలకు, పోటీలు నిర్వహించి గెలుపొందిన 30 మంది బాల బాలికలను ఎంపిక చేసి త్వరలో జరుగు కే లో ఇండియా జాతీయ స్థాయి పోటీలకు, హైదరాబాద్ సైకిలింగ్ అకాడమీకి, రాష్ట్రస్థాయి రోడ్డు స్పీడ్ 10 కిలో మీటర్ సైకిల్ పోటీలకు పంపుతామని ,గెలుపొందిన వారికి బహుమతులు ప్రశంస పత్రాలు అందజేస్తామని బి. గోపాలం తెలిపారు.ఈ సమావేశంలో నిర్వహణ కార్య దర్శులు,పీఈటీలు సి.అమ్రేష్ ,ఎస్. రమేష్ కుమార్, ఎన్ రాఘవేందర్, బి .దామోదర్. పాల్గొన్నారు . మిగతా వివరాలకు 77 02 71 31 39 ను సంప్రదించగలరు.

సూర్య
www.suryaa.com



## సూర్య ఎఫెక్ట్ :
## హరితహారం చెట్లు నరికివేత పై విచారణ



**మల్దకల్ మెజర్ న్యూస్:** పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే నినాదం ప్రతి ఒక్క అధికారి నూట వింటూనే ఉంటాం అలాంటి హరితహారం చెట్లను కొంతమంది నరికి హరితహారానికి ఆటంకం కలిగిస్తున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామం నుంచి అమరవాయి వెళ్లే రోడ్డు ఇరువైపులా హరితహారంలో నాటిన చెట్లను ఓ రైతు జెసిబి తో తొలగించారు. ఈ విషయం సూర్య నేటి దినపత్రికలో పచ్చని చెట్లపై గొడ్డలి పోటు అనే శీర్షికన ప్రచురితమైంది. ఈ వార్తకు గ్రామపంచాయతీ కార్యదర్శి బసిరెడ్డి గురువారం స్పందించారు.చెట్లు నరికివేత పై విచారణ చేపట్టారు. ఈ చెట్లను రైతన్న నరికినట్లుగా నిర్ధారించి వారికి నోటీసులను అందజేశారు. దీంతోపాటు చెట్లను తొలగించిన ప్లేస్ లో కొత్త మొక్కలను తెప్పించి నాటించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రైతుకు 2000 రూపాయలను జరిమాన విధించినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి బసిరెడ్డి తెలిపారు.

## మున్ననూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ
## అధ్యక్షునిగాధీరమల్లు యాదవ్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మున్నూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా ధీర మల్లు యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆదేశానుసారం ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సత్య శిలారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా అధ్యక్షుడు ఆయనా సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో సత్యం చిన్న నరసింహ రాములు వెంకట రామిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి శంకర్ గౌడ్ హరీష్ జి రాములు హరిబాబు నవీన్ చంద్రయ్య యాదగిరి రాజు శివ నరేందర్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి అమరేందర్ గౌడ్ హర్షవర్ధన్ గౌడ్ శ్రీనివాసులు బాల పిరు వెంకటేష్ గౌడ్ లక్ష్మీకాంత్ నరేందర్ రెడ్డి స్వామి ఉద్దాలు రామచంద్ర సురేష్ తదితరులున్నారు.

## నవోదయ కళాశాలకు ఎంపికైన
## శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ విద్యార్థి

### - అభినందించిన ఎస్సై తిరుపాజి, ఎంఈఓ వెంకటజి



**కోయిలకొండ మేజర్న్యూస్:** మండలంలోఉన్న పారుపల్లి గ్రామపంచాయతీలో ఉన్న శ్వేతా విద్యా మందిర్ హైస్కూల్లో చదువుతున్న విద్యార్థినీ టీ.హరిత నవోదయ జూనియర్ కళాశాలకు ఎంపికైందని శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ నరేందర్ జి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్లో విద్యార్థిని హరితను ఎస్సై తిరుపాజి, ఎంఈవో వెంకట జి శాలువాతో సన్మానించి అభినందించారు. విద్యార్థులు బాగా చదువుకుంటేనే భవిష్యత్తులో బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎస్సై తిరుపాజి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుహార తదితరులు పాల్గొన్నారు.

# నల్లమలలో ప్రారంభమైన పాత్రికేయుల శిక్షణ తరగతులు

- శిక్షణ తరగతులు క్వాలిటీ జర్నలిజం కోసం ఉపయోగపడుతుంది
- ప్రారంభ ఉపన్యాసంలో ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి
- ప్రజలకు ప్రభుత్వానికి నిజమైన సమాచారం ఇచ్చేది జర్నలిజం మాత్రమే
- ఎమ్మెల్సీ కూచూకుళ్ళ దామోదర్ రెడ్డి




**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** నల్లమల్ల ప్రాంతంలోని అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలోని అటవీ శాఖ వనమాలిక వద్ద తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం, అటవీశాఖ సౌజన్యంతో రెండు రోజుల జర్నలిస్టుల శిక్షణ తరగతులు ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభం ఉపన్యాస కార్యక్రమం జరిగింది సభా దీక్షిత ఆహ్వానం పలికినవారు ఐజేయు రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కూచూకుళ్ళ దామోదర్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ శిక్షణా తరగతులు వాస్తవానికి ములుగు జిల్లాలో ప్రారంభించాలని అనుకున్న సాంకేతిక సమస్యలు అవాంతరాలు ఎదురు కావడంతో అకాడమీ నిర్ణయంతో నల్లమల్ల ప్రాంతాన్ని ఎంచుకున్నామన్నారు దాదాపు 150 మంది ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు శిక్షణ తరగతులకు తమ పేర్లు నమోదు చేసుకున్నారని రెండు సెషన్ల లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా జర్నలిజంలో ఎదురవుతున్న సమస్యలు వర్తమానం వివిధ అంశాలపై వక్తలు మాట్లాడతారని, జర్నలిస్టులకు జ్ఞానం పెంపొందించుకునేల వివిధ అంశాలతో కూడిన 10 పుస్తకాల కిట్టును అందిస్తున్నామని ఆ పుస్తకాలు మీకు ఎంతో జ్ఞానాన్ని పెంపొందిస్తాయని గుర్తు చేశారు క్వాలిటీ జర్నలిజం ఇలాంటి శిక్షణ తరగతులు మీడియా మిత్రులకు క్వాలిటీ జర్నలిజంపై అవగాహన జ్ఞానం పెరుగుతుందని ఎమ్మెల్సీ కూచుకుల దామోదర్ రెడ్డి అన్నారు. ఒక మంచి వాతావరణంలో శిక్షణ తరగతులు జరగటం శుభకరణమని జర్నలిస్టు ద్వారా ప్రింట్ ఎలక్ట్రానిక్ వారు స్థానిక సమస్యలను అవసరాలను ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా వార్తలు రాయడం వల్ల వారి సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులు కృషి చేసేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని మంచి పేరు తెచ్చుకునేలా క్వాలిటీ జర్నలిస్టులుగా పేరు ప్రఖ్యాతలు పెంపొందించుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని సూచించారు. అనంతరం అటవీశాఖ సంబంధించిన ఆర్గనైజర్ శ్వేత మాట్లాడుతూ నల్లమల్ల ఫారెస్ట్ ఇప్పుడిప్పుడే బయటి సమాజానికి ఎంతగానో పరిచయం అవుతుందని దాదాపు 150 మందికి టూరిజం ద్వారా ఉపాధి ఉద్యోగ అవకాశాలను ఆదివాసి గిరిజనులతో పాటు ఇతరులకు కల్పిస్తున్నామని ఇటీవలనే గవర్నర్ నిధులతో 32 మందికి ప్రత్యేకంగా శిక్షణ ఇప్పించి స్కిల్ ఇండియా అనే సంస్థ ద్వారా శిక్షణ పూర్తి చేయించామని, వారు ఇతర రాష్ట్రాలలో కూడా పనిచేసుకునే విధంగా ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే చెంచుల జీవితాల్లో మార్పు తీసుకువచ్చి వాళ్ళ కుటుంబాలు బాగుపడేలా మా వంతు కృషి చేస్తున్నామన్నారు. ప్రధానంగా నల్లమల ప్రాంతాన్ని తిలకించేందుకు లండన్, యూఎస్, ఆఫ్రికా లాంటి దేశాల నుండి ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకొని సందర్శిస్తున్నారని తెలిపారు అనంతరం విశాలాంధ్ర ఎడిటర్ రామారావ్ మాట్లాడుతూ భాషా తప్పొప్పులు నైతిక విడువల గురించి మాట్లాడారు అదే విధంగా దిశ ఎడిటర్ మార్కెండయ్య మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రభావం చూపేది డిజిటల్ ప్రపంచం మాత్రమే అని అందుకు అనుగుణంగా మీడియా మిత్రులు ఇప్పటించుంచే సన్నదం కావాలని సూచించారు ప్రారంభ సమావేశంలో ప్రముఖ సంపాదకులు కే శ్రీనివాస్, విశాలాంధ్ర ఎడిటర్ ఆర్ వి రామారావు, పియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా నాయకులు సుదర్శన్ రెడ్డి, రాములు, తెలంగాణ మీడియా సిబ్బంది పూర్ణచంద్రరావు, మేనేజర్ శనేశ్వర రెడ్డి, ఓ ఎస్ డి రెహమాన్ జిల్లాలోని పాత్రికేయులు పాల్గొన్నారు.

# అమెరికా అధ్యక్షులు ట్రంప్ విధానాలపై మోడీ మౌనం వీడాలి

### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ




**పాలమూరు మేజర్ న్యూస్ :** దేశానికి సంబంధించిన పలు అంశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న విధానాలపై నరేంద్ర మోడీ మౌనం వీడి ప్రజలకు సమాధానం చెప్పాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. గురువారం ఆ పార్టీ మహబూబ్ నగర్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో ఆయన మాట్లాడారు.ఐఫోన్ లపై అమెరికాలో 20 శాతం పనులు వేస్తున్నాడని, అమెరికాలోనే ఐఫోన్లు తయారు చేయాలని ఆంక్షలు విధించాడని,అమెరికా ఎగుమతి చేసే వస్తువుల పైన జీరో శాతం పన్నులు ఉండాలని ట్రంప్ ఆదేశిస్తున్నా మోడీ మౌనం వహించడం సరైంది కాదన్నారు. పహల్గాం ఘటనపై తిరంగా యాత్ర పేరుతో ర్యాలీలు సభలు నిర్వహిస్తున్న ప్రభుత్వం పహల్గామ్ ఘటనలో చనిపోయిన 26 మంది అమాయకులకు న్యాయం చేయలేదన్నారు. పహల్గం దోష లను నేటికీ పట్టుకోక పోవడం బాధా కరం అన్నారు.యుద్ధం వల్ల దేశంలో ప్రజలంతా ఐక్యమత్యం తో భారత సైనికులకు మద్దతుగా నిలబడితే, అమెరికా అధ్యక్షుడు ట్రంపు యుద్ధం విరమించాలని ఏక పక్షంగా కాల్పుల విరమణ ఒప్పందం జరిగిందని అమెరికా అధ్యక్షులు ట్రంపు ప్రకటించడం భారతదేశ ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడమే అని ఆరోపించారు. భారత్ పాకిస్తాన్ యుద్ధం విషయమై పార్లమెంటు సమావేశాలు జరిపి ప్రజలకు వాస్తవాలు చెప్పాలని, ఆపరేషన్ కాగర్ ను వెంటనే ఉపసంహరించాలని, మావోయిస్తులతో చర్చలు జరిపి సమస్య పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దేశంలోని ఆంతరంగిక సమస్యలను పరిష్కరించడంలో మోడీకి చిత్తశుద్ధి లేదని, దేశంలోని పౌరులను చంపే హక్కు మోడీ అమిత్ షాక్కు లేదని వారితో చర్చించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీల బడ్జెట్ రెండున్నర లక్షలకు పెంచాలని, కేవలం 86 కోట్లు మాత్రమే ఉపాధి హామీకి కేటాయించడం సరిపోదని దీనివల్ల పని దినాలు కూలి రేట్లు పడిపోతాయని ఈనెల 30న జరిగే వ్యవసాయ కూలీల కలెక్టరేట్ల ధర్నాకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని. రైతాంగానికి గిట్టుబాటు ధరలు కల్పించాలని సబ్సిడీలు ఇవ్వాలని ఒక్క శాతం మందితో 40 శాతం సంపద ప్రోగై కార్పోరేట్ల దేశంగా భారతదేశ మారుతుందని, ఆర్థిక అసమానతలు తీవ్రంగా దేశంలో పెరుగుతున్నాయని. బిజెపి విధానాల వల్ల దేశంలో తీవ్ర అసమానతలు పెరిగిపోతున్నాయి అన్నారు. జిల్లాకు ఐఐఐ టి రావడము ఆహ్వానించదగ్గదని ప్రశంసించారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన ధాన్యాన్ని వెంటనే రైతుల నుంచి కొనుగోలు చేయాలని మొలకెత్తిన పాడైన ధాన్యానికి నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశం లో సిపిఎం రాష్ట కార్యదర్శి వర్గ సభ్యులు టి. సాగర్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు జయలక్ష్మి, జిల్లా కార్యదర్శి ఏ. రాములు,జిల్లా సీనియర్ నాయకులు కిలే గోపాల్, జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, వి పద్మ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులు



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** క్రీడా పోటీల్లో రాణించాలని తపనతో నిరంతరం సాధన చేసిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అర్హత సాధించారు.మండలంలోని అల్లిపూర్ గ్రామానికి చెందినఏడుగురు క్రీడాకారులు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 28న బుధవారం వనపర్తి జిల్లాలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో ఏడుగురు పాల్గొని మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకాలు సాధించారు.అండర్ – 8 విభాగంలో %ు%. అశ్విని (60మీటర్లలో %ఒ% 200మీటర్ల)లో బంగారు %ఒ% వెండి పతకాలు, %ు%. సుచిత్ర (బ్రాడ్ జంపులో %ఒ% బాల్ త్రో)లో బంగారు పథకం, %ణ%. అర్జున్( 200మీటర్లలో %ఒ% బాల్ త్రో) లో బంగారు పథకం , %చీ%. సాయికిరణ్ (60మీటర్లలో %ఒ% బాల్ త్రో)లో వెండి పథకం, అండర్ – 10 విభాగంలో నరేష్ (కిడ్స్ జావీలెన్ త్రో)లో బంగారు పతకం, అండర్ – 12విభాగంలో %ఖ%. గణేష్ (లాంగ్ జంప్ )లో బంగారు పతకం. %ణ%. కురుమూర్తి (కిడ్స్ జావీలెన్ త్రోలో %ఒ% షాట్ పుట్) లో బంగారు పథకం. %ూ%. శ్రీధర్ గౌడ్ (600మీటర్ల పరుగుపందెం)లో బంగారు పథకాలు సాధించారు. మొదటి స్థానంలో గెలుపొందిన క్రీడాకారులకు వచ్చేనెల 1వ తేదీన సికింద్రాబాద్ లోని జింఖానా గ్రౌండ్ లో జరిగే 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొననున్నారు.గ్రామీణ స్థాయి నుంచి క్రీడల్లో రాణించి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ క్రీడల్లో రాణించడంపై క్రీడా శిక్షకుడు నవీన్, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

సూర్య
www.suryaa.com

శుక్రవారం
30 మే 2025

## రైతు పక్షపాతి ప్రధాని నరేంద్ర మోడీ
## బిజెపి మండల అధ్యక్షుడు సాయిబన్న



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** మరోసారి 14 పంటలకు మద్దతు ధర పెంచి ప్రధాని నరేంద్రమోడీ రైతు పక్షపాతిగా నిలిచారని నారాయణపేట మండల బిజెపి మాజీ అధ్యక్షుడు సాయిబన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం 14 పంటలకు మద్దతు ధర. పెంచిందన్నారు.వరి సాధారణ గ్రేడ్ ఏ కు కింటాలుకి 69 రూపాయలు జొన్నకు 328 రూపాయలు,సజ్జలకు 150 రూపాయలు, రాగులకు 595 రూపాయలు,మొక్క జొన్నకు 175 రూపాయలు, మందికి 450 రూపాయలు,పెసర కు 86 రూపాయలు, మినుములకు 4వందల రూపాయలు,వేరు శెనగ లకు 480 రూపాయలు,పొద్దు తిరుగుడు పువ్వు కు 441 రూపాయలు, సోయాబీన్‌కు 486 రూపాయలు,కుసుమాలు 579 రూపాయలు, గడ్డి నువ్వులకు 820, పత్తికి 589 క్వింటాలుకు మద్దతు ధర పెంచడం హర్షణీయం అని అన్నారు.మద్దతు ధర పెంచడమే కాకుండా సబ్సిడీపై ఎరువులు మందులు ఇస్తు ప్రధాని నరేంద్రమోడీ రైతు పక్షపాతిగా నిలిచారని కొనియాడారు.

### టిజేఎఫ్ రజతోత్సవ గోడ పత్రిక ఆవిష్కరించిన ఎస్పి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట లో గురువారం ఈ నెల 31న జరిగే టి జే ఎఫ్ రజతోత్సవ సభ వాల్ పోస్టర్ జిల్లా ఎస్పి యోగేష్ గౌతం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ జర్నలిస్టులకు యూనియన్ రజయోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ యూనియన్ దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నర్సింహ,టి యు డబ్లూ జే ఎచ్ 143 జిల్లా అధ్యక్షుడు కాలల్ ఆనంద్ గౌడ్, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు అవుటి రాజశేఖర్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### సర్వీస్ సమాచారాన్ని ఆన్లైన్ లోనే నమోదు చేయాలి - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలో పరిధిలో ఉన్న పోలీసు అధికారులు , సిబ్బంది అందరూ తమ తమ సర్వీస్ కు సంబంధించిన సమాచారానంత ఆన్లైన్ లోనే హెచ్ ఆర్ ఎం ఎస్ జరగాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. గురువారం ఉదయం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ డిపిఓ కార్యాలయానికి వెళ్లి ప్రత్యక్షంగా పోలీస్ అధికారులు సిబ్బంది యొక్క సర్వీస్ సమాచారాన్ని ఎలా ఆన్లైన్ లో ఎలా నమోదు చేస్తున్నారు. నమోదు చేసే సమయంలో ఏలాంటి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి తదితర వివరాలను అడిగి తెలుసుకుని జిల్లాలోనీ పోలీసుల సర్వీస్ సమాచారాన్ని అంత లీవ్స్, ట్రాన్స్ఫర్స్, పనిష్మెంట్స్, రివార్డ్స్ , ఇంక్రిమెంట్స్, సాలరీస్, అటాచ్మెంట్స్, ప్రమోషన్స్ తదితర వివరాలను ప్రతి ఒక్కరు హెచ్ఆర్ఎంఎస్ ఆన్లైన్ లోనే జరగాలని తెలిపారు. పోలీసు అధికారుల సిబ్బంది సెలవులకు సంబంధించి ప్రతిదీ ఆన్లైన్లోనే పంపించాలని, పేపర్ ద్వారా వస్తే సెలవులు ఇవ్వడం జరగదని తేల్చి చెప్పారు. అనంతరం మధ్యాహ్నం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిధిలోని పోలీసు, అధికారులకు సిబ్బందికి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పిపిటి ద్వారా ఉద్యోగి సర్వీస్ సమాచారాన్ని సిబంది వివరించారు. జిల్లా పోలీసుల సమాచారాన్ని ఆన్లైన్లో ఏ విధంగా నమోదు చేయాలి చేసే సమయంలో ఇబ్బందులు వస్తే ఎలాంటి చర్యలు తీసుకోవాలని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలోని పోలీసులు ప్రతి ఒక్కరూ తమకు సర్వీస్ కి సంబంధించిన వివరాలను ఆన్లైన్లో జరుగుతున్నాయని జిల్లాలో కూడా ప్రతి ఒక్కరు హెచ్ఆర్ఎంఎస్ ని సద్వినియోగం చేసుకొని వేగవంతంగా తమ వివరాలను తెలుసుకోవచ్చని తెలిపారు. ప్రతి ఉద్యోగి సాంకేతిక వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్, సీఐ లు, ఎస్ఐ లు పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పిద్దాం - నాణ్యమైన విద్యను పొందుదాం
### - మాజీ ఎమ్మెల్సీ ఏ నర్సిరెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ప్రభుత్వ బడులు నిలబడాలని చదువులో అంతరాలు పోవాలని రాష్ట్ర పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ ఏ నర్సిరెడ్డి తెలిపారు. తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ బడుల బలోపేతం కోసం చేపట్టిన జీపు జాత బుధవారం రాత్రికి నారాయణపేటకు చేరింది. టీఎస్ యుటిఎఫ్ నాయకులు, సిఐటియు నాయకులు,విద్యార్థి సంఘాల నాయకులు స్వాగతం పలికారు గురువారం ఉదయం స్థానిక పాత బస్టాండ్ దగ్గర మరియు చిట్టెం నర్సిరెడ్డి చౌరస్తా దగ్గర ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యుటిఎఫ్ తో పాటు తెలంగాణ పౌర స్పందన వేదిక కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని విశాలమైన తరగతి గదులు, పాఠశాలలు ఉన్నాయని, తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని తెలియజేశారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, వర్క్ బుక్కులు,ఏకరూప దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడుసార్లు కోడిగుడ్లు, రాగి జావా అందిస్తున్నారని, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని కోరారు. విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడతాయని తెలియజేశారు. ఆంగ్ల మాధ్యమంలో ఉచిత విద్యాబోధన, ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, అత్యున్నత విద్యార్హతులు కలిగిన టీచర్లు ఉంటారని తల్లిదండ్రులకు వివరిస్తామని తెలియజేశారు. తల్లిదండ్రుల ఆశలను ప్రైవేటు విద్యా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని, చదువుల నాణ్యతలో ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయని, సంపాదనలో సగానికి పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టమని మన ఊరు- మనబడి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌలిక వసతుల కల్పన మెరుగైందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కేపీ మంగా , కమిటీ సభ్యులు నాగమణి, కావ్య, ధన మూర్తి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు కే భీమయ్య, శశిరేఖ, వెంకట్ నాయక్, గోవిందు, మోహన్, మాణిక్యప్ప సిఐటియు నాయకులు వెంకటరామారెడ్డి అంజిలయ్య గౌడ్, కాశప్ప, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నరహరి, రిటైర్డ్ ఉపాధ్యాయులు లక్ష్మణ్ ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 3వ తేదీ నుండి జూన్ 20వ తేదీ వరకు భూ భారతి రెవెన్యూ సదస్సులు,
### - జిల్లాలో జూన్ 3 నుండి అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు,

**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జూన్ 3వ తేదీ నుండి జూన్ 20వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో నిర్వహించనున్న భూ భారతి చట్టం పై రెవిన్యూ సదస్సులపై గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్ ఆర్డీవోలు, తాహసిల్దార్లు, రెవెన్యూ అధికారుల తో ముందస్తు సన్నాహక సమావేశాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజల భూ సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి నూతన ఆర్ ఓ ఆర్ చట్టాన్ని ప్రారంభించిందన్నారు. చట్టం ప్రతి ఒక్కరికి సరళంగా తెలవాలంటే రెవెన్యూ సదస్సులు తప్పనిసరిగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించిందని, అందుకు అనుగుణంగా జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, సదస్సులకు వచ్చే భూ సమస్యల దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు . ప్రతి మండలంలోని ప్రతి గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు తప్పనిసరిగా జరిగేలా అందుకు అనుగుణంగా రోజువారి సదస్సుల ప్రణాళికలు రూపొందించుకోవాలని కలెక్టర్ జిల్లా కలెక్టర్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ఏ గ్రామంలో ఎప్పుడు ఏ సమయానికి ఎక్కడ నిర్వహిస్తున్నాము ప్రజలకు స్పష్టంగా తెలిసేలా ముందస్తుగా గ్రామాల వారిగా టామ్ టామ్ నిర్వహించి సమాచారాన్ని అందించాలని సూచించారు. ప్రతి మండలానికి రెండు టీములు ఏర్పాట్లు చేయాలని, ప్రణాళికలను పక్కాగా రూపొందించుకోవాలని సూచించారు. గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సులకు గ్రామ ప్రజలకు రెండు రోజుల ముందుగానే సమాచారం అందేలా తాహసిల్దార్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా పెంట్లవెల్లి మండలాన్ని ఇదివరకే ప్రకటించిందని ఆయన తెలిపారు. భూమికి సంబంధించిన వివాదాలు, రికార్డుల లోపాలు, వారసత్వ హక్కుల బదిలీ, సాదాబైనామా వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడం. గత ధరణి పోర్టల్ ద్వారా పరిష్కారం కాని సమస్యలకు భూభారతి ద్వారా పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మూడో తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించే రెవిన్యూ సదస్సులో వచ్చే దరఖాస్తులు అన్నిటిని ఆగస్టు 15 తేదీ లోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## ఎర్రజెండా పేద ప్రజలకు అండ
### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ నరసింహ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఎర్రజెండా పేద ప్రజలకు అండ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ నరసింహ అన్నారు. కల్వకుర్తి పట్టణం లోని యూటిఎఫ్ కార్యాలయంలో గురువారం ఉదయం ఊర్కొండ. కల్వకుర్తి సీపీఐ ఉమ్మడి మండలాల మూడవ మహాసభలు సిపిఐ మండల కార్యదర్శి పులిజాల పరశురాములు అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మహా సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ నరసింహ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కార్మిక హక్కులను కాలరాస్తూ నియంతృత్వ పాలన సాగిస్తున్నారని అన్నారు. నిత్యవసర ధరలను పెంచి సామాన్య ప్రజలపై భారం మోపి పేద ప్రజల నడ్డి విరుస్తుందని అన్నారు. భారతదేశ పౌరులైన మావోయిస్టులను మట్టు పెట్టేందుకు ఆపరేషన్ కగారు పేరుతో బూటకపు ఎన్ కౌంటర్లు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని అన్నారు. వెంటనే బీజేపీ కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి ఆపరేషన్ కగారును నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలుకై సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఊరుకొండ కల్వకుర్తి మండలాల సిపిఐ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు వార్ల వెంకటయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు గడ్డం శ్రీనివాసులు, ఊరుకొండ మండల కార్యదర్శి ధారదాసు సిపిఐ మండల నాయకులు నేరటి రాజు, పోలె పురుషోత్తం, శ్రీరాములు, బొంకూరు మహేష్, ఓర్సు లక్ష్మణ్ గంజి శివుడు, ప్రకాష్, నరసింహ, తదితరులు ఉన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు



**మక్తల్ మేజర్‌న్యూస్:** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయని మక్తల్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏ రవికుమార్ అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏ రవికుమార్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం ఇతర సంక్షేమ పథకాలకు పూర్తిగా అర్హులైన లబ్ధిదారులకే అందుతాయని అన్నారు. లబ్దిదారులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దీంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని, పథకాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో వివరించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నూటికి నూరు శాతం పేద ప్రజలకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ స్థాయిలో విజయం సాధించే దిశగా కార్యకర్తలు, శ్రేణులు సంసిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉప్పల ట్రస్టు ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ : ఉప్పల



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామంలో గర్భిణీ స్త్రీలకు గురువారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తలకొండపల్లి మాజీ జడ్పీటిసి ఉప్పల వెంకటేష్ సహకారంతో మార్చాల గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల ను పంపిణీ చేశారు. నియోజక పరిధిలోని ప్రతి గ్రామంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్టి ను పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ దేశం పుల్లారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, విజయ డైరీ అధ్యక్షులు కాంకల శ్రీశైలం, మాజీ ఎంపిటిసి సభ్యులు కడల సంతోస మల్లేశ్, మాజీ ఉప సర్పంచ్ మదన్మోహన్ రావు, మాజీ వార్డు సభ్యులు డొక్కా లింగం, కల్వకుర్తి మండల టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు వట్టేపు కిషోర్, సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, తాండ్ర తిరుపతయ్య, మార్చాల ఆంజనేయులు, యువ నాయకులు వట్టేపు గణేష్, పెరుమల్ల కృష్ణ ,గర్భిణీ స్త్రీలు, ఆశ వర్కర్లు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం : ఉప్పల



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని తుర్కలపల్లి గ్రామానికి చెందిన కొంగళ్ళ మల్లయ్య అనే రైతు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈ విషయాన్ని తుర్కలపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఐదువేల రూపాయల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్వి ఉపాధ్యక్షుడు నాగరాజు, ఉప సర్పంచ్ బీరయ్య, మల్లయ్య, పరుషరాములు, సైదులు, వెంకటయ్య, రాముల, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒక్కరికి జైలు శిక్ష : ఎస్సై మాధవరెడ్డి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒక్కరికి జైలు శిక్ష విధించడం జరిగిందని ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు కల్వకుర్తి మండల పరిధిలోని ఎల్లికల్ గ్రామానికి చెందిన పలాడి రామకృష్ణ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడగా కల్వకుర్తి న్యాయమూర్తి ముందు హాజరుపర్చడం జరిగిందని తెలిపారు. న్యాయమూర్తి రెండు రోజుల జైలు శిక్ష తో పాటు వంద రూపాయల జరిమానా విధించినట్లు ఎస్సై మాధవరెడ్డి పేర్కొన్నారు.

## సామాజిక కీటకాలు నియంత్రించండి.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** ఖానాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సేవ్య నాయక్ తాండలో గత రెండు నెలల నుండి (సామాజిక కీటకాలు), ఈగలు, గండు చీమలు విపరీతంగా పెరిగాయి.తాండలో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు.ప్రత్యేక అధికారికి సమస్య ఎన్నిసార్లు తెలిపిన స్పందన లేదు.దయచేసి పట్టించుకోవాలని కోరారు, స్పందించని యెడల స్థానిక ప్రజావాణి,కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాము.అని ఎస్.మోహన్ నాయక్.సూర్య ప్రతినిధితో తెలిపారు.



## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వైస్ శ్రీనివాసరెడ్డి



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలకు, రైతులకు తడిసినా ధాన్యం తో సహా మొత్తం ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వై శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. విద్యుత్ స్థంబాలను తాకరాదు. రోడ్లపై వర్షపు నీరుతో గుంతలు, మ్యాన్ హెూల్స్ వల్ల జాగ్రత్తగా ప్రయాణించాలి. తడిసిన ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి సహా మంత్రులు, ప్రభుత్వం... రైతన్నలకు భరోసా ఇచ్చిందన్నారు.లోతట్టు ప్రాంతాలు ప్రజలు కొద్ది రోజులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లేలా అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.పార్టీ శ్రేణులు భారీ వర్షాలు కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న అన్నదాతలకు, లోతట్టు ప్రాంతాల ప్రజలకు సహాయంగా ఉండాలన్నారు.

## పోలీస్ స్టేషన్ ను సందర్శించిన లీగల్ సర్వీసెస్ కమిటీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రెటరీ విద్యానాయక్ ఆదేశానుసారం లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్స్ ఎల్ ఎస్ యు సి కమిటీ మెంబర్స్ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ కే లక్ష్మీపతి గౌడ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక నారాయణపేట టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై వెంకటేశ్వర్ల తో చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ కమిటీ మెంబర్లైన పార లీగల్ వాలంటీర్స్ లడ్డి ఆశప్ప ,బాలరాజ్, రూపిక ,సత్య సుకన్య, జ్యోతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాల్య వివాహాల గురించి బాల కార్మికుల స్థితిగతుల గురించి అనాధ బాలలు వారికి అందించే న్యాయ సలహాలు న్యాయ సహాయం గురించి తెలుసుకు న్నారు. వారు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో జరిగిన కొన్ని బాల్య వివాహాల గురించి చర్చించి వాటికి సంబంధించి న పరిష్కార మార్గాల గురించి చర్చించారు.

## చదువుతూనే బంగారు భవిత
## నాగు రావు నామాజీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** చదువుతూనే వ్యక్తికి బంగారు భవిష్యత్తు ముడిపడి ఉందని ఎస్ ఎస్ కే సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ అన్నారు.ఎస్ ఎస్ కే సమాజ్ ఉద్యోగ సంఘం దూల్ పేట ఆధ్వర్యంలో గురువారం ఉత్తమ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందించారు.ఎస్ ఎస్ సి,ఇంటర్,ఎంబిబిఎస్, ఐ ఐ టి లో ప్రతిభ చాటిన విద్యార్థులు పురస్కారాలు అందుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నాగురావు నామాజీ మాట్లాడుతు విద్యార్థులు చిన్నతనం నుంచే చదువులో రాణించాలని అన్నారు.మంచి చదువుతూనే బంగారు భవిష్యత్తు ముడిపడి ఉందని అన్నారు. అంతే కాకుండా క్షత్రియ సమాజ్ యువకులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు.చదువులో ఇలాగే ప్రతిభ చూపి తల్లిదండ్రులకు సమాజానికీ మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ కే సమాజ్ దూల్ పేట అద్యక్షుడు కంలాపూర్ నాగు రావు,నగరి నారాయణరావు, శ్రావణ్ లక్ష్మన్ రావు,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ,కంలాపుర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి గోడ కూలి మేకలు మృతి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో గత వారం రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ముసురు వర్షానికి కొండేటి తిరుమలయ్య తన ఇంటి దగ్గర గోడకులి ఆరు మేకలు మృతి చెందావి. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి తక్షణమే స్పందించి మండల రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి తెలపడం జరిగింది. నిరుపేద కుటుంబమైన తిరుమలయ్య కుటుంబానికి ప్రభుత్వం పరంగా ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు హరీష్ కుమార్. మండల నాయకులు పోలమోని రామకృష్ణ. మాజీ ఎంపిటిసి గోపాల్. రఘు. ఎర్రగడ్డ పల్లి తిరుపతయ్య. రామకృష్ణారెడ్డి.కుర్మయ్య. బొంత మొగులయ్య.అశోక్. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు కూలిన ఇల్లు పరిశీలన



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కాకర్జాలతండాలో గురువారం ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ హరలింగం,ఎంపీడీవో జయరాం నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామచంద్రయ్య,ఏఎంసి వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి,హాజరైనారు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇదే గ్రామానికి చెందిన పాత్లవత్ సోనా ఇల్లు కూలిపోవడం జరిగింది.కాకర్జాలతండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్ నాయక్ వినతి మేరకు నాయకులు,అధికారులు సోనా ఇల్లును సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో జయరాం నాయక్ సోనా కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేటట్లు చూస్తానని మాట ఇచ్చారు.

## ముఖ్య మంత్రి,ఎమ్మెల్యే ల చిత్ర పటాలకు పాలాభిషేకం



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** పాలమూరు జిల్లా పేద విద్యార్థుల కోసం ఐ ఐ టి మంజూరు చేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి జడ్చర్ల లో ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చిత్ర పటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. గురువారం జడ్చర్ల అంబేద్కర్ చౌరస్తా లో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ మహబూబ్ నగర్ శివారు లో కొత్త అర్ జే యు కే టి ట్రిపుల్ ఐటీ నీ మంజూరు చేసేందుకు జిల్లా ఎమ్మెల్యేలు అందరు కలిసి పనిచేశారని అన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కృషి అభినందనీయం అని అన్నారు. జడ్చర్ల నియోజక వర్గం భవిష్యత్ లో విద్య హబ్ గా అభివృద్ధి చెందుతుందని అన్నారు. భవిష్యత్ లో ఇక్కడ రాష్ట్రంలో నీ అన్ని జిల్లా నుంచి విద్యార్థులు చదువుకునేందుకు రానున్నారని అన్నారు. జిల్లా లో ఐ ఐ టి ఏర్పాటు చేస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి గార్లకు ధన్యవాదాలు తెలుపుతూ వారి చిత్రపటాలకు పాలాభిషేకాలు చేశారు. కార్యక్రమంలో జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు , యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



**నవాబుపేట్ మేజర్న్యూస్:** మండలపరిధిలోని కాకర్జాలతండాలో గురువారం ఇందిరమ్మ ఇండ్లకు పూజా కార్యక్రమాలు నిర్వహించి,ఇండ్ల నిర్మాణానికి మార్క్ అవుట్ వేశారు.ఏఎంసి చైర్మన్,ఎంపీడీవోలు లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసి,పేదల సొంతింటి కలను నిజం చేసినందుకు అనంతరం సీఎం రేవంత్ రెడ్డి,జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డిల చిత్ర పటాలకు పాలాభిషకం చేశారు.ఈ కార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం,ఎంపీడీవో జయరాం నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామచంద్రయ్య,ఏఎంసి వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి,కొల్లి నర్సింలు,ఎరుకలి రాము,ఆదివాసి కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్ నాయక్,పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్,లక్ష్మణ్ నాయక్,శంకర్ నాయక్,కారోబార్ భద్రు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కిధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యేలు



**పాలమూరు మేజర్ న్యూస్ :** రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ , ట్రిపుల్ ఐటీ కళాశాల ను మహబూబ్ నగర్ జిల్లా లో ఏర్పాటు చేసినందుకు గాను ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కు చెందిన పలువురు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసం లో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందించి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, జడ్చెర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నారాయణ పేట్ ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉల్పర గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గునమౌని మల్లయ్య (30) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మృతుని ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మృతుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనభేరి సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### - బిసి పొలిటికల్ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు గూడూషా



**మదనాపురం మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాలో బుధవారం జరిగిన జనభేరి సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్క బహుజనులకు అందరికీ ధన్యవాదాలు రాష్ట్ర బీసీ పొలిటికల్ చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్ అన్న చెప్పినట్లు వర్షం వచ్చినా వరద వచ్చినా తుఫాను వచ్చిన సునామీ వచ్చిన మీ అందరిమీ అందరి సహకారంతో దాదాపు 20,000 వేల మంది సభను విజయవంతం చేసి మాపై బాధ్యతను రెట్టింపు చేశారు. వనపర్తి జిల్లాలోని వివిధ మండలాలు నుండి సభకు వచ్చిన ప్రతి అక్కకు చెల్లెమ్మకు ప్రతి అన్నకు మీడియా సోదరులకు పేరుపేరునా కృతజ్ఞతలు. ప్రతి ఒక్కరికి ఏ ఆపద వచ్చిన ఆఫీస్ లో ఏ సమస్య వచ్చినా మీ ముందు నుండి మీ సమస్యను పరిష్కరించే వరకు బీసీ పొలిటికల్ విశ్రమించదు.మా నాయకుడు ఆదేశాలతో మీకు సేవ చేయడానికి మాకు రెట్టింపు ఉత్సాహం ఇచ్చిన అన్ని మండలాల ప్రజలకు యువకులకు ధన్యవాదాలు బీసీ పొలిటికల్ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు గూడూషా తెలిపారు.

## భర్తను చంపిన కేసులో భార్యకు ప్రియుడికి జీవిత ఖైదీ

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం తాడిపర్తి గ్రామంలో భర్తను చంపిన కేసులో భార్య ప్రియుడికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత జీవిత ఖైదీ విధించినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి తాడిపర్తి గ్రామానికి చెందిన కూన మోని మల్లమ్మ అదే గ్రామానికి చెందిన చింతల వెంకటయ్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నది ఈ విషయం భర్త బాలస్వామికీ తెలియడంతో వద్దు అని మందలించడంతో భర్తను చంపాలని ఉద్దేశంతో ఆగస్టు పదో తేదీ 2021 రోజున రాత్రి భార్య మల్లమ్మ ప్రియుడుచింతల వెంకటయ్య లు కలిసి బాలస్వామిని రోకలి బండతో కొట్టి చంపడం జరిగింది అప్పటి ఎస్సై రామన్ గౌడ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు వనపర్తి జిల్లా పి పి గోపాల్ రెడ్డి, సిఐ కృష్ణ ఎస్ఐ నరేష్ కుమార్ ఇన్వెస్టిగేషన్ తోపాటు కోర్టు కానిస్టేబుల్ రమేష్ సాక్ష్యం ప్రవేశపెట్టారు దీంతో జిల్లా జడ్జి సునీత జీవిత ఖైదీ విధించినట్లు ఎస్సై తెలిపారు

## జేసీబీ ఢీకొని వ్యక్తి మృతి



**కృష్ణ మేజర్ న్యూస్ :** జేసీబీనీ ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన సంఘటన నారాయణ పేట జిల్లా కృష్ణ మండలంలోని గుడేబల్లూర్ గ్రామ సమీపంలోని 167 జాతీయ రహదారి పై బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై ఎస్ఎం.నవీద్ తెలిపిన వివరాల ప్రకారం గుడేబల్లూర్ గ్రామానికి చెందిన వడ్డె అంజప్ప (35) ద్విచక్ర వాహనంపై పని నిమిత్తం నల్లగట్టు నుండి గ్రామానికి బయలుదేరి వెళ్తున్న సమయంలో శివరామరాజు రైస్ మీల్ సమీపంలో 167 హైవే పై జేసీబీని ద్విచక్ర వాహనం ఢీ కొట్టడంతో వడ్డె అంజప్ప తలకు రక్తస్రావంతో తీవ్ర గాయాలయ్యాయి అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మక్తల్ ఏరియా ఆసుపత్రికి తరలించి మృతిడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.మృతుడి భార్య వడ్డె జ్యోతి ఫిర్యాదు మేరకు జేసీబీ డ్రైవర్ మారెప్ప తండ్రి నర్సింహులు వ్యక్తి పై గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీద్ తెలిపారు.

# జిల్లాలో వర్షాల దృష్ట్యా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

- నకిలీ విత్తనాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి.
- బక్రీద్ సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టలలో తనిఖీలు నిర్వహించాలి
- జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్



**గద్వాల మేజర్న్యూస్:** జిల్లాలోఎట్టి పరిస్థితుల్లో నకిలీ విత్తనాలు సరఫరా కాకుండా చూడాలని, నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ఎక్కడైనా రోడ్డు పాడైన , నీరు నిండుకున్న వాహన దారులు రోడ్డు ప్రమాదాలకు గురి కాకుండా తక్షణమే స్పందించి పోలీస్ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో గత నెలలో జరిగిన నేరాలపై మరియు గతంలో జరిగిన కేసుల వివరాలు వాటి పురోగతిని తెలుసుకునేందుకు జిల్లా పోలీస్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశ%శీ% నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వర్షాకాలం ముందస్తుగా ప్రారంభమై నిరంతరంగా కురుస్తున్న దృష్ట్యా సిబ్బందినీ అప్రమత్త%శీ% చేస్తూ పోలీస్ స్టేషన్ నందు ఉండెల చూడాలని, ఎక్కడైనా రోడ్డు పాడైన , నీరు నిండుకున్న అక్కడ ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు వెంటనే చేపట్టాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకుంటున్న చర్యలలో ఇప్పటికే గుర్తించిన హాట్ స్పాట్స్ లలో అర్ %డ%బి వారితో మాట్లాడి అవసరమైన చర్యలు చేపట్టాలని, వాహనాలలో అత్యవసర సామాగ్రిని కలిగి ఉండాలని, అలాగే వాగులు వంకలు బ్రిడ్జిలను దాటి ప్రవహిస్తున్నప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అదేవిధంగా రైతులు మోసపోకుండా నకిలీ విత్తనాలను చలామణిలో లేకుండా కఠినమైన చర్యలను తీసుకోవాలని, టాస్క్ ఫోర్స్ బృందాలు నిత్యం షాప్స్, గోదాములలో తనిఖీలు చేపడుతూ ఆక్టివ్ గా ఉండాలని, రైతులు నాణ్యమైన విత్తనాలను గుర్తింపు పొందిన దుకాణ యజమానుల వద్ద పొందేల రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అక్రమ పశువుల రవాణా జరగకుండా చూడాలని, జిల్లా సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టను అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేస్తూ ఉండాలని తెలిపారు. డయల్ 100, బ్లూ కోర్ట్ సిబ్బంది గ్రామ గ్రామాన సందర్శిస్తూ విజిబుల్ పోలిసింగ్ ను పెంచాలని, ఎలాంటి సమాచారమైనా డయల్ 100 లేదా విపిఓ కు సంప్రదించాలని తెలిపారు. పోలీస్ అధికారులకు, సిబ్బంది పనితీరును సులభతరం చేసుకునేందుకు అమలవుతున్న హెచ్ ఆర్ ఎం ఎస్ ను అందరూ ఆన్లైన్ లో ఆచరించేవిధంగా చూడాలని, సిబ్బంది లీవ్ లు, గ్రీవెన్స్, రివార్డులు, పనిష్మెంట్ లు తదితర వివరాలు హెచ్ ఆర్ ఎం ఎస్ ద్వారా పొందెల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నమోదు అయ్యే కేసులకు సంబంధించిన సీడీ ఫైల్స్ ను రైటర్స్ సి సి టి యెన్ ఎస్ ద్వారా ఆన్లైన్ లో పొందుపరచాలని చర్యలు తీసుకోవాలని,ప్రజావాణి వచ్చిన ప్రతి పిర్యాదలపై తీసుకున్న చర్యలను రిపోర్ట్ ద్వారా పంపాలని, రానున్న లోక్ అదాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. పోలీస్ స్టేషన్ ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు గ్యాంబ్లింగ్ గుడుంబా లాంటివి జరగకుండా గస్తీ నిర్వహించాలని సూచించారు. మెగా వెహికల్ చెకింగ్ లు, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం లు నిర్వహించి ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాల పై ప్రజలను చైతన్యం చెయ్యాలని, నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. నేర సమీక్ష సమావేశంలో గత నెలలో జరిగిన మోసాలు నేరాలపై అధికారులను అడిగి తెలుసుకుని కేసుల నమోదు, దర్యాప్తు, పరిశోధనపై పలు సూచనలు చేశారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న కేసుల దర్యాప్తులను పూర్తి చేసి కోర్టు నందు చార్జి సీటు దాఖలు చేయాలని సూచించారు. ఆయా కేసులలో అరెస్ట్ పెండింగ్ లేకుండా చూడాలనీ, వర్టికల్స్ ల పనితీరు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నవీకరిస్తూ ఉండాలని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారి తో వారాంతంలో సమీక్ష సమావేశం నిర్వహించి కోర్టులో జరిగే ప్రతి అంశాన్ని తెలుసుకొని బాధితులకు న్యాయం చేసే విధంగా నిదితులకు శిక్షలు పడేలా కృషి చెయ్యాలని అన్నారు. ఈ సమవేశం లో డి .ఎస్పీ మొగిలయ్య , ఆలంపూర్, గద్వాల్, శాంతి నగర్ సీఐ లు రవి బాబు, శ్రీనివాస్ , టాటా బాబు,ఆయా పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, ఐటీ , డీసీ అర్బి విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ధర్మాన్ని నిజాయితీగా నిర్వర్తించినప్పుడే శేష జీవితంలో అది ఎంతో సంతృప్తిని కలిగిస్తుంది



**గద్వాల మేజర్ న్యూస్:** ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని, ఉద్యోగ ధర్మాన్ని నిజాయితీగా నిర్వర్తించినప్పుడే శేష జీవితంలో అది ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పదవీ విరమణ పొందుతున్న ముఖ్య ప్రణాళిక అధికారి ( సి పి ఓ )లక్ష్మణ్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిని సరోజలకు జిల్లా యంత్రాంగం తరపున పదవీ విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ, ఉద్యోగ బాధ్యతలలో భాగంగా మన సర్వీసులో నిబద్ధతతో పనిచేసి, ఉన్నతాధికారుల మన్ననలు పొందడం పదవీ విరమణ సమయంలో ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని అన్నారు. 35 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా వివిధ హోదాలలో ఉత్తమ సేవలు అందించడం జరిగిందని, వీరిని ఆదర్శంగా తీసుకొని వచ్చే జనరేషన్ అధికారులకు మీ సూచనలు సలహాలు ఎంతో అవసరం అని అన్నారు. పదవి విరమణ పొందినప్పటికిని సిపిఓ సేవలను రాబోవు రోజులలో నిర్వహించే సెన్సెస్ పనులకు ఉపయోగించుకుంటామని అన్నారు. తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని, అదేవిధంగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఆసక్తి ఉన్న సామాజిక కార్యక్రమాలలో ముందుకు సాగాలని కలెక్టర్ తెలిపారు. పదవి విరమణ సందర్భంగా వీరిని జిల్లా కలెక్టర్ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిల్లాలో మరిన్ని ఇసుక రీచులను గుర్తించండి...



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** మన ఇసుక వాహనం ద్వారా గృహ నిర్మాణాలకు ఇసుక అందించేందుకు మరికొన్ని ఇసుక రీచులను గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం కలెక్టర్ తన చాంబర్లో జిల్లాస్థాయి సాండ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. కమిటీ ద్వారా జిల్లాలో కొత్తగా ఎక్కడెక్కడ ఇసుక రీచ్ లు గుర్తించారు, వాటి భౌగోళిక పరిస్థితులు ఏంటి అనేది చర్చించారు. తుంపల్లి గ్రామం, వీర రాఘవపూర్ ఇసుక రీచ్ లో 3990 క్యూబిక్ మీటర్ల ఇసుక అందుబాటులో ఉందని, ఇరిగేషన్, భూగర్భ జలాలు, మైన్స్ అండ్ జియాలజి ద్వారా పరిశీలన చేసిన రిపోర్టును కలెక్టర్ ముందు ఉంచారు. వీర రాఘవపూర్ రీచ్ నుండి మన ఇసుక వాహనం ద్వారా ఇసుక తీసుకునేందుకు కమిటీ తీర్మానం చేసింది. మదనపూర్ మండలములోని కొత్తపల్లి, దుప్పల్లి రీచులను పరిశీలించడం జరిగిందని అక్కడ నిబంధనలకు అనుగుణంగా ఇసుక లభ్యత లేదని మైన్స్ అధికారి తెలుపగా ఆన్లైన్ మ్యాప్ ద్వారా పరిశీలించిన కలెక్టర్ కమిటీ సభ్యులు మరోమారు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. పెద్దమందడి మండలం చిలకటోనీ పల్లి, కర్వేన గ్రామాల్లోనీ రీచులను సైతం పరిశీలించడం జరిగిందని, అక్కడ నిబంధన ప్రకారం ఉండాల్సిన ఇసుక లభ్యత లేదని అందువల్ల రీచ్ గా పరిగణించి ఇసుక తీసుకోలేమని కమిటీ నిర్ధారించింది. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఎ .డి. మైన్స్ గోవిందరాజులు, భూగర్భ జలాల ఎ.డి. దివ్యజ్యోతి, డి ఎల్పిఓ రఘునాథ్, ఇరిగేషన్ శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి – రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జడ్చర్ల మండలం గంగాపూర్, మిడ్జిల్ మండలం చిల్వేరు, మున్ననూర్ , బాలా నగర్ మండలం చెన్నవెల్లి ఉడిత్యాల్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో సరైన తేమ శాతం వచ్చిన వరి ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని సూచించారు. రైతులకు ఏ సమయంలోనూ ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆయన ఆదేశించారు.తర్వాత జడ్చర్లలోని ఏం ఎల్ ఎస్ పాయింట్ను సందర్శించారు. స్టేజ్-%××% కదలికను వేగవంతం చేయాలని తదనుగుణంగా అదనపు ట్రక్కులను ఏర్పాటు చేయాలని గోడౌన్ ఇన్ఛార్జ్కు సూచించారు. బియ్యం నిల్వల నాణ్యత (సన్నాబియ్యం) కూడా పరిశీలించి బాగుందని తెలిపారు. అనంతరం, వెంకటరమణ , సద్గురు రాఘవేంద్ర బాయిల్డ్ రైస్ మిల్లులను సందర్శించారు. అక్కడ ధాన్యాన్ని దిగుమతి,సి ఎం ఆర్ డెలివరీని వేగవంతం చేయాలని సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి జి.శ్రీనివాస్,పౌర సరఫరాల సంస్థ డి.ఎం. రవి నాయక్, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్నిపరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ఇటీవల మృతి చెందిన మండల పరిధిలోని గౌరారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్న మల్లయ్య కుటుంబాన్ని గురువారం సాయంత్రం నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్లరాజేష్ రెడ్డి పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ పరంగా మల్లయ్య కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, మాజీ ఎంపిటిసి గుగ్గిళ్ల ప్రకాష్, మైనార్టీ నాయకులు బిక్కు సాహెబ్, పార్టీ జిల్లా నాయకులు కొండ నాగేష్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రైతన్న సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రైతన్న సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వెల్దండ, చారకొండ, కల్వకుర్తి మండలాలకు చెందిన దాదాపు వంద 25 కే.వి ట్రాన్స్ఫార్మర్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతన్నను రాజు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీసింగ్, ఏడిఈ శంకరయ్య, నాయకులు ఆనంద్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, విజయ్అ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, యాట నరసింహ, సంజీవ్ యాదవ్, గోరటి శ్రీనివాసులు, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ తదితరులు ఉన్నారు.

## మాజీ వైస్ ఎంపీపీని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ఇటీవల అనారోగ్యానికి గురైన మండల పరిధిలోని రాకొండ గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ గౌడ్ ను గురువారం సాయంత్రం నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్లరాజేష్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, మాజీ సర్పంచులు బాలగౌడ్, మాజీ వార్డు సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ బొపెల్లి నిరంజన్ రాముడు మల్లయ్య నాయకులు పాల్గొన్నారు.

## గోవుల అక్రమ రవాణా నియంత్రణ చెక్ పోస్టు ను తనిఖీ చేసిన ఎస్పీ డి.జానకి



**పాలమూరు మేజర్ న్యూస్:** గోవులఅక్రమ రవాణానియంత్రణకు కోయిలకొండ చౌరస్తాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును ఎస్పీ. డి.జానకి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోవుల అక్రమ రవాణాను అరికట్టడానికి ఏర్పాటు చేసిన 05 చెక్ పోస్టుల్లో 24%ఇ%7 నిరంతర పర్యవేక్షణ ఉండాలని, పోలీసు, పశుసంవర్ధక శాఖ సిబ్బందితో షిఫ్టుల వారిగా సమన్వయంతో విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. గోవుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ప్రత్యేక చెక్పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జంతువుల అక్రమ రవాణా, గోవధ విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చ రించారు. కార్య క్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ సంబంధానికి అడ్డున్నాడని భర్తను హత్య చేసిన భార్య.. ప్రియుడు..

**- భర్త హత్య కేసులో ఇద్దరు నిందితులకు జీవితకాల జైలు శిక్ష ,, రూ: 14వేలు జరిమాన విధింపు - ఎస్పీ రావుల గిరిధర్**



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** గోపాల్పేట్ మండలం తాడిపర్తి గ్రామం అకునమోని మల్లమ్మ తన అక్రమ సంబంధానికి భర్త బాలస్వామిని అడ్డు వస్తున్నాడని అక్రమ సంబంధం పెట్టుకున్న చింతల వెంటయ్య, మల్లమ్మ కలిసి రోకలి బండతో కొట్టి హత్య చేసిన కేసులో నేరం రుజువవ్వడంతో నేరస్తులకు అకునమోని మల్లమ్మ, చింతల వెంకటయ్యలకు జీవిత ఖైదు పాటు 14 వేల రూపాయలు జరిమానా విధించిన వనపర్తి జిల్లా గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్, సునీత గురువారం తేది:29-05-2025 రోజు తీర్పు ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గోపాల్పేట్ మండలం తాడిపర్తి గ్రామం అకునమోని మల్లమ్మ తన అక్రమ సంబంధానికి భర్త బాలస్వామిని అడ్డు వస్తున్నాడని అక్రమ సంబంధం పెట్టుకున్న చింతల వెంటయ్య, మల్లమ్మ కలిసి హత్య చేశారు.మల్లమ్మ కొడుకు అయినా నరేందర్ తల్లి మల్లమ్మ మరియు వెంకటయ్య మీద 2021 సంవత్సరంలో మర్డర్ కేసు నమోదు చేయడం జరిగింది. మల్లమ్మ తన భర్తను మరియు అక్రమ సంబంధం పెట్టుకున్న వెంకటయ్యతో కలిసి రోకలిబండతో తలమీద మరియు శరీర భాగాల మీద కొట్టి చంపారని. ఆమె కొడుకు అయిన సాయికుమార్ తలపైన రోకలిబండతో కొట్టగా రక్త గాయాలు అయ్యాయి కొడుకు సాయికుమార్ యొక్క పిర్యాదు మేరకు అప్పటి గోపాల్ పేట్ ఎస్సై,రామన్ గౌడ్ కేసు నమోదు చేయగా అప్పటి వనపర్తి సీఐ,ప్రవీణ్ కుమార్ గారు ఇన్వెస్టిగేషన్ ప్రారంభించారు. దీనిలో భాగంగా సాంకేతికంగా అవసరమైన ఆధారాలను సేకరించి నివేదికను తయారుచేసి. అప్పటి ఇన్వెస్టిగేషన్ అధికారి వనపర్తి సీఐ,ప్రవీణ్ కుమార్, ఈ సంఘటనపై అప్పటి మొదటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ కేసు నమోదు చేసి పైన పేర్కొనబడిన నిందితులను రిమాండ్ కు తరలించి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు ప్రస్తుత సీఐ,కృష్ణయ్య ఎస్సై, నరేష్, వనపర్తి కోర్టు లైజనింగ్ అధికారి, హెడ్ కానిస్టేబుల్ కె, సత్యం, కోర్టు కానిస్టేబుల్, రమేష్ నాయక్ ఆధ్వర్యంలో కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా ,ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్, గోపాల్ రెడ్డి వాదించారు . కేసు పూర్వాపరాలను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోర్టులో వాదనలు వినిపించగా నేరస్తునిపై నేరం నిరూపణ అయినందున గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్ సునీత తీర్పు వెలువరించడం జరిగిందని ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. ఈ కేసులో నేరస్తులకు శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను, కోర్టు డ్యూటీ ఆఫీసర్లను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.


# రాష్ట్రంలో రానున్నది అంతా డిజిటల్ మీడియానే

**అచ్చంపేట మేజర్న్యూస్:** తెలంగాణ జర్నలిజం, గతం వర్తమానం భవిష్యత్తు మీడియా ధోరణి అవగాహన, ప్రముఖ సంపాదకులు కే శ్రీనివాస్,భాష, తప్పొప్పులు దిద్దుబాటు విశాలాంధ్ర ఎడిటర్ ఆర్ వి. రామారావు, తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో నల్లమల్ల ప్రాంతంలో జరుగుతున్న మొదటి రోజు శిక్షణ తరగతులను నిర్వహణలో భాగంగా తెలంగాణ జర్నలిజం గతం వర్తమానం భవిష్యత్తు మీడియా అనే అంశంపై ప్రముఖ సంపాదకులు కే. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో భవిష్యత్తు పరిణామం అంతా కూడా డిజిటల్ మీడియా జర్నలిజంపై ఆధారపడి ముందుకెళ్తుందని, ఆ దిశగా అందరూ కూడా పాత్రికేయ మిత్రులు నూతన విధానాలను అవలంబిస్తూ పద్ధతులను అనుగుణంగా సమాజ శ్రేయస్సు కోసం కొత్త అంశాలు, ఎవరు రాయనివి ఎవరూ చూడని ఇంట్రెస్ట్ గా ఉండే అంశాల పైన దృష్టి కేంద్రీకరిస్తే డిజిటల్ మీడియా అయిన ప్రింట్ మీడియా అయిన వార్తలను పాఠకులు ఆసక్తిగా చదువుతారని ఆ దిశగా మనం చైతన్యము కావాలని సూచించారు. ప్రస్తుత కాలంలో ఏవన్ టెక్నాలజీ ఉపయోగిస్తున్నారని, ఒక విషయాన్ని అనగా తమ్ము మెయిల్ లాంటి దానిని తయారు చేయాలంటే సుమారు 7 గంటల సమయం పడుతుందని కానీ ఏ వన్ టెక్నాలజీ ద్వారా ఒక గంటలోపే అది పూర్తి చేస్తుందన్నారు. నూతన డిజిటల్ ప్లాట్ఫారం ఉపయోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, వార్తలు సామాజిక మాధ్యమా డిజిటల్ మీడియానా అనే విషయానికొస్తే వాస్తవాలు ఉండాలని, పత్రి వార్తలను ప్రస్తుత సమాజమంతా మన చేతిలో వైకుంఠం మాదిరిగా మొబైల్ ఫోన్లలో సమాజమంతా తన ప్రయాణాన్ని కొనసాగిస్తుందని, కాబట్టి ఆసక్తికరమైనటువంటి వార్తలను వాట్సాప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ లాంటి ద్వారా సమాజానికి వాస్తవాలను చేకూరుస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్స్క్లూజివ్ వార్తలు రాస్తే ప్రాధాన్యత పెరుగుతుందని ఆధునికంగా వస్తున్న సాధనాలను అందిపుచ్చుకోవాలని సూచించారు%ఎ% ఏది మంచి ఏది చెడు తెలవాల్సి ఉందని, సాంప్రదాయక మీడియాపై ఇంకా ఆధారపడుతూనే ఉన్నామని,మన ముందున్న సవాలను ఎదుర్కొంటూ పరిగెత్తాల్సి ఉంటుందన్నారు. సాంప్రదాయక పద్ధతులు పూర్తిగా నిర్వీర్యం అవుతున్నాయని ఈ క్రమంలో కొన్ని పత్రికలు మూతపడుతున్న అదే తరుణంలో నూతన డిజిటల్ విధానంలో పత్రికలు పరుగులు పెడుతున్నాయని గుర్తు చేశారు. 1925లో సురవరం ప్రతాపరెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన గోల్కొండ పత్రిక ద్వారా ఆనాడు మొట్టమొదటి రాజకీయ సామాజిక పత్రిక నడిపించిన చరిత్ర ఉందని గర్వించదగిన పత్రిక అంటే గోల్కొండ అని చెప్పొచ్చు అన్నారు. కోవిడ్ తర్వాత పరిస్థితులు మారాయని ప్రింట్ పేపర్ పై ఆసక్తి తగ్గిందని ఐదు నిమిషాలలో సమాచారం సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి వెళుతుందని అలాంటి వార్తలు మించిన వాస్తవాలతో కూడిన వార్తలను మనము ప్రజల ముందు ఉంచితే యూట్యూబ్, ప్రింట్ మీడియా, డిజిటల్ మీడియా అని ప్రజలు ఆలోచించరని దేనికి దానికే ప్రాధాన్యత ఉంటుందన్నారు. భాష, తప్పొప్పులు, దిద్దుబాటు అనే అంశంపై ఆర్ వి రామారావు మాట్లాడుతూ స్థానిక ప్రజల భాష అనుగుణంగా మన అక్షరం మాలిక ఉండాలని, భాషా ప్రాథమిక పై అనేకమంది రచనలు తీసుకొచ్చినప్పటికీ ప్రముఖ తెలుగు భాషా ప్రావీణ్యుడు గిడుగు రామ్మూర్తి రాసిన అద్భుతమైన భాష సమాజానికి సులువుగా అర్థమయ్యే విధంగా ఉందని దానిని మనం అనుకరిస్తూ ప్రజలకు అర్థమయ్యే రీతిలో వార్తలను అందించాల్సి ఉంటుందని అలాగే ఒక్కొక్క ప్రాంతంలో ఒక రకమైనటువంటి భాష విధానం ఉంటుందని, ఆ భాషా విధానానికి అనుగుణంగా ఆ ప్రాంత ప్రజల సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన ఉన్నప్పుడే వారికి అనుగుణంగా అర్థమయ్యేలా వార్తలు రాసే అవకాశం ఉంటుందని, ఆ దిశగా మనం చైతన్యం కావాల్సి ఉంటుందన్నారు.

# ఇకపేట మాన్యువల్ రహిత జిల్లా కలెక్టర్

నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ : జిల్లాను మాన్యువల్ స్కావెంజర్ రహిత జిల్లాగా ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మమాట్లాడుతూ సుప్రీం కోర్ట్ ఉత్తర్వుల ప్రకారం మాన్యు వల్ స్కావెంజర్స్ జిల్లా స్థాయి సర్వే కమిటీ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ ఈనెల 1న నిర్వహించడం జరిగింద న్నారు.. ఈ కమిటీ వీధి విధానాలకు సంబంధించి గ్రామ, మున్సిపాలిటీ స్థాయి లలో, రైల్వే మొదలగు సంస్థలలో సర్వే నిర్వహించ డం జరిగిందనీ తెలిపారు. పూర్తి స్థాయి నివేధిక ఈనెల 14 వరకు తయారు చేయబ డిందన్నారు. అయితే అ నివేధికలో నారాయణపేట్ జిల్లలో మాన్యువల్ స్కావెం జింగ్ పని ఎక్కడ కూడా చేయటం లేదని పేర్కొనడం జరిగింధనీ తెలిపారు. అయితే ప్రభుత్వ ఆధేశాల మేరకు 14 నుండి 28 వరకు సెల్ఫ్ డిక్లరేషన్ కు సమయం ఇవ్వడము అయినదన్నారు. అయితే ఎవరు కూడా మేము మాన్యువల్ స్కావెంజింగ్ ఇంకా చేస్తున్నాము అని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖకు ఫిర్యాదు చేయలేదనీ తెలిపారు.దాంతో నారాయణపేట్ జిల్లాను మాన్యువల్ స్కావెంజింగ్ రహిత జిల్లాగా ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## నాణ్యమైన విత్తనాలు, ఎరువులు మాత్రమే రైతులకు విక్రయించాలి - టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** నాణ్యమైన విత్తనాలు, ఎరువులు మాత్రమే రైతులకు విక్రయించాలని నకిలీలు అంటగడితే కేసులు నమోదు చేస్తామని నారాయణపేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలో ఎస్సై వెంకటేశ్వర్లు వ్యవసాయ అధికారి దినకర్లు సంయుక్తంగా విత్తనాలు ఎరువుల దుకాణాలలో, గోడౌన్లలో అకస్మిక తనిఖీలు చేపట్టారు. దుకాణాల్లో ఉన్న విత్తనాల స్టాక్ వివరాలను, ఎరువులు, పురుగు మందులను పరిశీలించారు. అదేవిధంగా విత్తనాలకు సంబంధించిన బిల్లు పుస్తకాలు, డెలివరి చలాన్లను, మార్కెటింగ్ అగ్రిమెంట్, వచ్చిన స్టాక్, విత్తనాల విక్రయ రిజిస్టర్, లాట్ రిజిస్టర్, రైతు విక్రయ రిజిస్టర్, లైసెన్స్ సక్రమంగా వున్నాయ లేదా అని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పకడ్బంది చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసి రకం, నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదన్నారు. రైతులు సైతం విత్తనాలు కొనుగోలు సమయంలో అప్రమత్తత పాటిస్తూ ..కొనుగోలు రశీదు తీసుకోవాలని సూచించారు. డీలర్లు, ఫెర్టిలైజర్ షాపు యజమానులు రైతులకు నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, నిషేధిత పురుగు మందులు విక్రయిచవద్దని, రైతులకు నష్టం కలిగేలా వ్యవహారింవద్దని అన్నారు. మార్కెట్ లో నకిలీ విత్తనాల విక్రయం జరుగకుండా టాస్క్ ఫోర్స్ బృందాల నిరంతరం పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి, తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని, ఇటువంటి వారిపై గ్రామాల్లో సైతం నిఘా పెట్టామని తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే మండల వ్యవసాయ శాఖ అధికారికి గాని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు తెలిపారు.

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యం..
## మధ్యలోనే ఆగిన బిజ్వారం రోడ్డు పనులు

### - అధికారుల పర్యవేక్షణ కరువు - ప్రయాణికులకు అవస్థలు



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం నుంచి గద్వాల జిల్లా వరకు జరుగుతున్న రోడ్డు పనులు మధ్యలోనే ఆగిపోయాయి. గద్వాల మండలం పరిధిలోని జిల్లెడ బండ నుండి బిజ్వారం గ్రామం వరకు కంకర పోసి డాంబర్ వేయకుండా వదిలేయడంతో ప్రయాణికులు అష్ట కష్టాలు పడుతున్నారు. పనులు మొదలుపెట్టి నెలలు గడుస్తున్న రోడ్డు పనులు మాత్రం పూర్తి చేయడం లేదు. అధికారులు పర్యవేక్షణ కొరవడడంతో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో జాప్యం ఏమిటి : అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



**గోపాలపేట మేజర్న్యూస్:** వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు తరలించడంలో ఆలస్యం ఎందుకు అవుతుందని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు అసంతృప్తి వ్యక్తం చేశారు నైరుతి రుతుపవనాల వల్ల ముందుగా వర్షాలు రావడంతో రైతుల వడ్లు తడిసిపోకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగావంతం చేయాలని అధికారులకు కాంట్రాక్టర్లకు ఆదేశించారు గురువారం గోపాల్పేట ఏదుట్ల గ్రామాల్లోని ఐకెపి కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి ఆయన మాట్లాడుతూ ధాన్యం ఎగుమతి మిల్లుల వద్ద అన్లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు రవాణా కాంట్రాక్టర్లు పిలిపించి లారీల సంఖ్యను పెంచాలని తద్వారా ధాన్యం నిలువలు పేరుకుపోకుండా చూడాలని ఆదేశించారు గోపాలపేటలోని వెంకటేశ్వర ఇండస్ట్రీని సందర్శించి ధాన్యం అన్లోడింగ్ పర్యవేక్షించారు గోదాముకు వెళ్లి ధాన్యం నిలువలు అన్లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు అదనపు కలెక్టర్ వెంట డిఎస్ఓ విశ్వనాథం డిఎం జగన్మోహన్ తదితరులున్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి సురేష్, ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని సూచించారు, ప్రతి దుకాణానికి లైసెన్సు తప్పనిసరిగా ఉండాలని, ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేస్తే రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని రైతులకు సూచించారు, ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు, తనికీలలో వ్యవసాయ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## నేడు చెక్కుల పంపిణీ

**గుండుమాల్ మేజర్న్యూస్:** మండల కేంద్రంలో కోడంగల్ కాంగ్రెస్ ఇంచార్జి ఎనుమల తిరుపతిరెడ్డి ఆద్వర్యంలో కళ్యాణలక్ష్మీ షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తహసిల్దార్ భాస్కర్ స్వామి తెలిపారు నేటి ఉదయం 11-00గంటలకి మండల కేంద్రంలో గల రైతు వేదిక నందు ఈ చెక్కుల పంపిణికార్యక్రమం ఉంటుందని తెలిపారు కార్యక్రమంలో అధికారి వెంకట్రెడ్డి పాల్గొంటారని ఆయన అన్నారు లబ్ధిదారులు గుండుమాల్ మండల ప్రజాప్రతినిధులు హాజరవ్వాలని ఆయన కోరారు

# తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్కర్నూల్, మేజర్న్యూస్:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అధికారులను ఆదేశించారు. జూన్ 2న నాగర్కర్నూల్ జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో జరగబోయే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, సంబంధిత శాఖ అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూజూన్ 2న నాగర్ కర్నూల్ జిల్లా పట్టణంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఓవర్సీస్ స్కాలర్షిప్ స్కీం, మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ, వ్యవసాయం, వైద్యారోగ్యం తదితర శకటాలను ప్రదర్శించాలని సూచించారు. అదేవిధంగా వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణాభివృద్ధి, పశు సంవర్ధక, విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమం, ఇరిగేషన్ తదితర శాఖల పనితీరును చాటేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. వేదికను అత్యంత సుందరంగా అలంకరణ చేయాలని హార్టికల్చర్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఘనంగా నిర్వహించేందుకు శాఖల అప్పగించిన పనులను సమర్ధవంతంగా నిర్వర్తించేలా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.

# మాజీ ఎంపీ విఠల్ రావు వర్ధంతిని మరచిన కాంగ్రెస్ పార్టీ



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ మహబూబ్ నగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు, బీసీ ముద్దు బిడ్డ దేవరకొండ విఠల్ రావు వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్దలు మర్చిపోవడం బాధాకరమని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో లేనప్పుడు గాంధీభవన్ లో 20 ఏళ్లుగా ఉంటూ కీలకమైన పిసిసి కోశాధికారిగా బాధ్యత తీసుకొని ఎన్నో ఏళ్లుగా స్వంత డబ్బులను ఖర్చుబెట్టి, పార్టీని కాపాడి అధికారంలోకి రావడానికి తన వంతు కృషి చేసిన బీసీ ముద్దు బిడ్డ విఠల్ రావు వర్ధంతిని మర్చిపోవడం నిజంగా సిగ్గుచేటన్నారు.బుధవారం మాజీ ఎంపీ విఠల్ రావు వర్ధంతి అదేరోజు సురవరం ప్రతాప్ రెడ్డి జయంతి కూడా ఉండటం సురవరం ప్రతాప్ రెడ్డి జయంతి కార్యక్రమాన్ని మాత్రం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేతో సహా చాలా మంది కాంగ్రెస్ పెద్దలు, నాయకులు కార్యక్రమంలో పాల్గొని జయంతి నివాళులు అర్పించడం జరిగింది కానీ అదే బీసీ ముద్దుబిడ్డ అయిన విఠల్ రావు వర్ధంతిని మాత్రం కనీసం గుర్తుకు చేసుకోకపోవడం,కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అయిన అతని చిత్ర పటానికి కనీసం వర్ధంతి నివాళులు అర్పించకపోవడం విడ్డూరం అని శ్రీనివాస్ సాగర్ వాపోయాడు. మహబూబ్ నగర్ ఎంపీగా పనిచేస్తున్న కాలంలోనే విఠల్ రావు అప్పన్నపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించడంతోపాటు మహబూబ్ నగర్ లో కొన్నేళ్లపాటు మూతపడ్డ బోయపల్లి రైల్వే గేట్ ను తన సొంత నిధులతో ప్రారంభించేందుకు కృషిచేసిన గొప్ప బీసీ నాయకుడు అని కొనియాడారు.కాంగ్రెస్ పార్టీకి తన జీవితకాలం మొత్తం సేవలందించిన మాజీ ఎంపీ విఠల్ రావు జయంతి, వర్ధంతి కార్యక్రమాలను భవిష్యత్తులో అయినా నిర్వహించి అ బీసీ బిడ్డను గౌరవించాలని శ్రీనివాస్ సాగర్ కోరారు.

# జూరాల ప్రాజెక్టు లోతట్టు ప్రాంతాలలో అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**ధరూర్ మేజర్ న్యూస్:** ఎగువ ప్రాంతాలలో అధికంగా కురుస్తున్న వర్షాల కారణంగా ధరూర్ మండలంలోని పరీవాహక ప్రాంతాలలో ఎగువ ఆనకట్టల నుండి నీటి విడుదల పెరిగినందున, ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ఆనకట్టలోకి ఇన్ఫ్లో గణనీయంగా పెరిగే అవకాశం ఉన్నదని, గురువారం సాయంత్రం నాటికి స్పిల్వే గేట్లు తెరవబడతాయని, ప్రస్తుతం ఉన్న 40,000 క్యూసెక్కుల నుండి రేపటి వరకు దాదాపు 1,00,000 క్యూసెక్కుల నీటి ప్రవాహం పెరగవచ్చుని, ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, భద్రత కోసం తగినా జాగ్రత్త చర్యలను చేపట్టాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నదిలో నీటి మట్టాలు పెరిగే అవకాశం గురించి నివాసితులను, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు మరియు నదీగర్భ ప్రాంతాలలోని వారిని అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోరారు. తదుపరి నోటీసు వచ్చే వరకు నదీగర్భంలోకి లేదా ఆనకట్ట దిగువన ఉన్న ఏవైనా వరదలకు గురయ్యే మండలాల్లోకి ప్రవేశించవద్దని లేదా వాటిలోకి వెళ్లవద్దని ప్రజలకు తెలుపారు.

## మహిళా పోలీస్ స్టేషన్ను సందర్శించిన ఎస్పీ డి. జానకి



**పాలమూరు మేజర్న్యూస్:** మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని మహిళా పోలీస్ స్టేషన్ను ఎస్పీ డి. జానకి గురువారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్లోని కార్యకలాపాలను సమీక్షించి మహిళల భద్రత, న్యాయం, సేవల విషయాల్లో మరింత పారదర్శకత, వేగవంతమైన స్పందన ఉండాలని అధికారులను ఆదేశించారు. "మహిళలు స్టేషన్కు రావడమే ఒక ధైర్యం అని, పూర్తిబాధ్యతతో స్పందించి పోలీస్స్టేషన్కు వచ్చిన ప్రతి మహిళకు న్యాయం చేయాలన్నారు. సానుభూతితో చట్టబద్ధ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రొయాక్టివ్గా ఉండాలని, హరాస్మెంట్, ఈవ్-టీజింగ్, డొమెస్టిక్ వేధింపులపై మరింత అప్రమత్తంగా ఉండాలని స్కూల్స్, కాలేజీల వద్ద విజిలెన్స్ పెంచాలని షీ టీమ్ బృందాలకు సూచించారు. కార్య క్రమం లో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సై శైలజ, మహిళా పోలీస్ సిబ్బంది, షీ టీమ్ సభ్యులు,ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

గద్వాల జిల్లా :

గద్వాల రూరల్, టౌన్, అయిజ, రూరల్, ఉండవెళ్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు.

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757

6305740350